

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 399 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | వెల : 4/-

# రోహిత్ చట్టాన్ని అమలు చేయాలి

- రేవంత్‌కు రాహుల్ గాంధీ లేఖ
- రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారు
- రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు
- రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారు



ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఎంపీ చామల కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పిట్టల దొర, కేటీఆర్ తుపాకీ రాముడని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులతో రజతోత్సవ సభ - మిగతా3లో



## ఇప్పటికే అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నాం

- ఇప్పుడు ఆదేశాలు ఇవ్వాలా?
- పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్
- ఇప్పటికే కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాం

2



## రూ. 500 నోట్లపై కీలక అప్ డేట్

- ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందింది
- ఈ అభివృద్ధి చెందిన టెక్నాలజీని మానవాళి మంచికి వినియోగిస్తే మంచిదే
- సరికొత్త టెక్నాలజీ వినియోగించి రూ.500 దొంగ నోట్లు చెలామణిలోకి
- కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ

2

## ఒసాకా ఎక్స్ పో ప్రారంభించిన రేవంత్




- ఈ ఎక్స్‌పోలో పాల్గొన్న తొలి రాష్ట్రం తెలంగాణ
- ఈ వేదికపై రాష్ట్ర ప్రత్యేకతలు, పారిశ్రామిక అనుకూలతలు, పర్యటక ఆకర్షణలు చాటిచెప్పేలా ఏర్పాట్లు చేశారు.
- వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకునే అవకాశంది.

3

## తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలం



- రేవంత్ సర్కార్ సీరియస్
- సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరా
- సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం
- మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు



## భారతీయుల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది

- పోప్ మరణ వార్త తీవ్ర బాధను కలిగించింది
- పోప్.. చిన్నప్పటి నుంచీ ఆయన ప్రభువైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు
- పేదలు, అణగారిన వర్గాలకు ఎంతో శ్రద్ధగా సేవ చేశారు.
- పోప్ మృతికి ప్రధాని సంతాపం

భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు

# మూడేళ్లకే కూలిపోయింది

- రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు
- మూడేళ్లకే కూలిపోయింది
- పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తాం
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేది
- రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



నిజామాబాద్

పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లో 'రైతు మహెూత్సవం' ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. "ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన - మిగతా3లో

## ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?

- కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నారు
- మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైంది
- కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్

నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడం లేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లి లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నారన్నారు. - మిగతా3లో



## ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు

- ఏఐ వల్ల ఉద్యోగాలకు పెను ముప్పు: గేట్స్, ఒబామా ఆందోళన
- ఇది గత శతాబ్దంలో చూడని మార్పుగా అభివర్ణన
- వైద్యులు, టీచర్ల వంటి మేధస్సు ఏఐతో సులభంగా లభ్యం: గేట్స్
- అన్ని రంగాలపై ఏఐ ప్రభావం, కోడింగ్ ఉద్యోగాలకూ ప్రమాదం: ఒబామా
- జీవనోపాధి మార్గాలపై పునరాలోచన తప్పనిసరి అని వెల్లడి

2



# ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మానవ జీవితంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్న తరుణంలో, దాని వల్ల ఉద్యోగ భద్రతకు ఏర్పడబోయే ముప్పుపై ప్రపంచ దిగ్గజాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏఐ ప్రభావంపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఏఐ లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, ఇది గత వందేళ్లలో ప్రపంచం చూడని అతిపెద్ద మార్పు కానుందని వారు స్పష్టం చేశారు. బిల్ గేట్స్ మాట్లాడుతూ, ప్రస్తుతం అరుదుగా లభించే మేధస్సు (ఉదాహరణకు గొప్ప వైద్యులు, ఉపాధ్యాయుల నైపుణ్యం) ఏఐ సహాయంతో రాబోయే దశాబ్ద కాలంలో ఉచితంగా, సర్వసాధారణంగా అందుబాటులోకి వస్తుందన్నారు. "ఇది వైద్య సలహాలు, ట్యూటరింగ్ వంటి అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. అయితే, ఇది ఉద్యోగాల స్వరూపాన్ని, పని విధానాలను పూర్తిగా మార్చివేస్తుంది. వారానికి రెండు, మూడు రోజులు పనిచేస్తే సరిపోతుందేమో" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఏఐ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళుతుందని అంగీకరిస్తూనే, దానివల్ల కలిగే మార్పులు కొంత భయానకంగా ఉన్నాయని గేట్స్ వ్యాఖ్యానించారు. మరోవైపు, బరాక్ ఒబామా మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత గతంలోని అన్ని టెక్నాలజీ మార్పుల కంటే వేగంగా, మరింత ప్రభావవంతంగా ఉండబోతోందని హెచ్చరించారు. "ఇది కేవలం తయారీ రంగంలోని ఆటోమేషన్ లాంటిది కాదు. ఉన్నత స్థాయి మేధోపరమైన పనులను కూడా ఏఐ చేయగలదు. ఇప్పటికే చాలా మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్‌ల కంటే మెరుగ్గా ఏఐ కోడింగ్ చేయగలుగుతోంది. సిలికాన్



వ్యాలీలో మంచి జీతాలతో ఉన్న ఉద్యోగాలు కూడా ప్రమాదంలో పడతాయి" అని ఒబామా వివరించారు. అత్యున్నత నైపుణ్యం గల నిపుణులు ఏఐని తమ పనిని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగిస్తారని, కానీ సాధారణ స్థాయి ఉద్యోగాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఒబామా అన్నారు. "కేవలం కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులే కాదు, ఇప్పుడు అందరూ 'ఉద్యోగం ఎలా సంపాదించాలి? కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆదాయం ఎలా పొందాలి?' అని ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుంది. మనం ఎంతో ఉత్పత్తి చేస్తున్నప్పుడు, దాన్ని ఎలా పంపిణీ చేయాలి? జీవితంలో మన పరమార్థం ఏమిటి? అనే ప్రశ్నలను మనమందరం ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఒబామా నొక్కిచెప్పారు.

# ఇప్పటికే అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నాం

**న్యూఢిల్లీ:** న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి సహా పలువురు బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ప్రస్తుతం తాము కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామంటూ సోమవారం వ్యాఖ్యానించింది. ముర్షిదాబాద్ అల్లర్ల కేసు నేపథ్యంతో.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ విష్ణు శంకర్ జైన్ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో జస్టిస్ గవాయ్ పిటిషన్‌ను పరిశీలిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేం ఇప్పటికే కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. ఇలాంటి తరుణంలో.. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని, సైన్యాన్ని మోహరింపజేయాలని మాండమస్ రిట్ ప్రకారం రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా?" అని పిటిషనర్ లాయర్‌ను ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పిటిషనర్ కోరిన ఆదేశాలు జారీ చేయడానికి బెంచ్ నిరాకరించింది. ఇదిలా ఉంటే.. రాష్ట్రాలు రూపొందించే బిల్లుల విషయంలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరును సుప్రీం కోర్టు తప్పుబడుతూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో గవర్నర్, రాష్ట్రపతికి సైతం కాలపరిమితి విధించింది. ఈ వ్యవహారంలో రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక అధికారాలు పని చేయబోవని.. ఒకవేళ ఆ కాలపరిమితిని ఉల్లంఘిస్తే కోర్టులను ఆశ్రయించొచ్చని రాష్ట్రాలకు సూచించింది. అదే సమయంలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లనూ విచారిస్తూ.. స్టే ఆదేశాలు జారీ చేసింది కూడా. అయితే ఈ రెండు పరిణామాలపై బీజేపీ నేతలు కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సుప్రీం కోర్టుపై చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ఒకవేళ సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి" అని ఎంపీ



వ్యాఖ్యానించారు. మరో బీజేపీ నేత దినేశ్ శర్మ సైతం సుప్రీం కోర్టుపై విమర్శలు గుప్పించారు. ఆఖరికి ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టారు. 'రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. అది ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని ప్రయోగించడమే అవుతుంది. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని అన్నారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారంపై స్పందిస్తూ దన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను వ్యతిగతం అని పేర్కొంటూ అధిష్టానం దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రస్తుతం సీజేఐగా ఉన్న సంజీవ్ ఖన్నా పదవీ కాలం త్వరలో ముగియనుంది. ఆ స్థానంలో బీఆర్ గవాయ్ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. కీలకమైన వక్ఫ్ పిటిషన్లపై ఈయనే విచారణ జరపబోతున్నారు. ఈ క్రమంలో.. ఆయన కార్య నిర్వాహక వ్యవస్థపై వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇదిలా ఉంటే.. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 8-12 తేదీల మధ్య షంషేర్‌గంజ్, సూటి, ధులియాన్, జంగిపూర్ ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయి. ముగ్గురు మరణించగా.. వందల మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన 73 పిటిషన్లనువిచారించే క్రమంలోనూ ఈ అల్లర్లను సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ప్రస్తావించింది. మే 5వ తేదీన ఈ పిటిషన్లపై విచారణ జరగనుంది.

## రూ. 500 నోట్లపై కీలక అప్ డేట్

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధి చెందిన టెక్నాలజీని మానవాళి మంచికి వినియోగిస్తే మంచిదే. కానీ అదే దుర్వినియోగం అయితే మాత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. బ్యాంక్ అకౌంట్‌లో నగదు వేసి.. ఇంటికి తిరిగి వచ్చేసరికి.. సైబర్ నేరగాళ్ల తమ మాయోపాయంతో వాటిని కొట్టేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో.. సరికొత్త టెక్నాలజీ వినియోగించి రూ.500 దొంగ నోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. ఈ దొంగ నోట్లు దాదాపుగా అసలు నోట్లను పోలి ఉన్నాయని వివరించింది. చాలా పరీక్షగా గమనిస్తేనే కానీ.. అసలు నోటుకు, నకిలీ నోటుకు తేడా తెలియని విధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. యితే ఈ దొంగ నోట్లకు, అసలు నోట్లకు మధ్య తేడాను చిన్న స్పెల్లింగ్ ఉందని.. దీనిని ఇట్టే గుర్తించ వచ్చని ప్రజలను సూచించింది. దీనిని గుర్తించడంలో ఇదే కీలకమని పేర్కొంది. కరెన్సీ నోట్లపై సాధారణంగా RESERVE BANK OF INDIA అని ఉంటుందని.. కానీ దానిలో RESERVE అనే పదంలో E కి బదులుగా A అని ఉంటుందని.. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు స్పష్టంగా పరిశీలించాలని ప్రజలకు సూచించింది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, సంస్థలు, ఏజెన్సీలను సూచించామని వివరించింది. ఈ విషయంలో ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచించింది. ఇక ఈ సమాచారాన్ని డీఆర్ఐ, సీబీఐతోపాటు ఎన్ఐఏతో సైతం పంచుకున్నట్లు వివరించింది.

## రెండు వారాల్లో మూడోసారి.. వేదిక పంచుకున్న శరద్ పవార్, అజిత్ పవార్



**ముంబై:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మరోసారి ఒకే వేదికను పంచుకున్నారు. గత పక్షం రోజుల్లో వారిద్దరూ కలిసి ఒకే వేదికపై కనిపించడం ఇది మూడోసారి. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఇది చర్చకు దారి తీసింది. సోమవారం పూణెలోని సఖర్ సంకుల్ (షుగర్ కాంప్లెక్స్)లో జరిగిన సమావేశంలో శరద్ పవార్, అజిత్ పవార్ ఒకే వేదికపై ఆశీనులయ్యారు. వసంతదాదా షుగర్ ఇన్‌స్టిట్యూట్ అధికారులు కూడా హాజరయ్యారు. కాగా, ఈ సమావేశం తర్వాత అజిత్ పవార్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి, భూసారాన్ని మెరుగుపరచడానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి ఏఐని ఉపయోగించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. మరోవైపు శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి దగ్గరవుతున్నట్లుగా గత కొన్ని నెలలుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండు వారాల్లో మూడోసారి శరద్ పవార్‌తో వేదిక పంచుకోవడం గురించి అజిత్ పవార్‌ను మీడియా అడిగింది. అయితే వేరే కోణంలో దీనిని అర్థం చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. తన కుమారుడు జై నిశ్చితార్థం తర్వాత మరో కార్యక్రమంలో తామిద్దరం కలిసినట్లు చెప్పారు. ఈ సమావేశాలకు రాజకీయ ప్రాముఖ్యత లేదని అన్నారు.

## భారతీయుల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది



క్యాథలిక్ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం వాటికన్ సిటీలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని వాటికన్ సిటీ అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో పోప్ మృతిపట్ల పలువురు ప్రపంచ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం పోప్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ మరణ వార్త తీవ్ర బాధను కలిగించిందన్నారు. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం తీవ్ర బాధ కలిగించింది. ఈ విషాద సమయంలో ప్రపంచ క్యాథలిక్ సమాజానికి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. పోప్.. చిన్నప్పటి నుంచీ ఆయన ప్రభువైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు. పేదలు, అణగారిన వర్గాలకు ఎంతో శ్రద్ధగా సేవ చేశారు. ఆయనతో సమావేశమైన సందర్భాలను నేను ఎప్పటికీగా ప్రేమతో గుర్తుంచుకుంటాను. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందాను. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది' అని ప్రధాని తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు గతంలో వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిన్‌ను కలిసిన సందర్భంగా దిగిన ఫొటోలను పంచుకున్నారు. అక్టోబర్ 2021లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటలీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. జీ-20 సదస్సులో పాల్గొనేందుకు ఇటలీ వెళ్లిన ప్రధాని.. వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిన్‌ను కలిశారు. దాదాపు 30 నిమిషాలపాటు పోప్ ఫ్రాన్సిస్, ప్రధాని మోదీ వివిధ విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం భారత్‌కు రావాల్సిందిగా పోప్‌ను ప్రధాని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రత్యేకమైన బహుమతిని కూడా అందజేశారు. పూర్తిగా సిల్వర్‌తో తయారు చేసిన క్యాండిల్ స్టాండ్, ఓ పుస్తకాన్ని పోప్‌కు ప్రధాని బహుమతిగా ఇచ్చారు. ఫ్రాన్సిస్ కూడా మోదీకి ఓ గిఫ్ట్ ఇచ్చారు. బ్రాంజ్‌తో తయారు చేసిన ఓ సర్క్యులర్ మెమోంటోను అందజేశారు. బైబిల్ సూక్తులతో ఉన్న ఆ గిఫ్ట్‌ను మోదీ అందుకున్నారు.

## ఇస్రో ఖాతాలో మరో ఘనత.. స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఙ% వేదికగా ఇలా ట్వీట్ చేశారు. "స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను PSLV-C60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు. మార్చి 13న, ఇస్రో తన SpaDeX మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.

**మిషన్ ప్రయోజనాలు**

భారతదేశం 2035 లో తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించాలని యోచిస్తోంది. ఈ మిషన్ విజయం దీనికి చాలా కీలకం. భారత అంతరిక్ష కేంద్రంలో ఐదు మాడ్యూళు ఉంటాయి, వీటిని అంతరిక్షంలోకి తీసుకువస్తారు. వీటిలో మొదటి మాడ్యూల్ 2028 లో ప్రారంభమవుతుంది. ఈ మిషన్ చంద్రయాన్-4 వంటి మానవ సహిత అంతరిక్ష ప్రాజెక్టులకు కూడా ముఖ్యమైనది. ఉపగ్రహ మరమ్మత్తు, ఇంధనం నింపడం, శిథిలాల తొలగింపు వంటి పనులు పూర్తిచేసేందుకు ఈ టెక్నాలజీ ఉపకరిస్తుంది. ఒకేసారి ప్రయోగించలేని భారీ అంతరిక్ష నౌకలు, పరికరాలు అవసరమయ్యే మిషన్లకు ఈ సాంకేతికత చాలా ముఖ్యమైనది.

## వెహికల్‌పై ఆ స్టిక్కర్లు లేకుంటే రూ.5000 జరిమానా



ఢిల్లీ మోటార్ వాహన చట్టంలోని నిబంధనల ప్రకారం.. ఇంధన రకాన్ని సూచించే కలర్ కోడెడ్ స్టిక్కర్లను తప్పకుండా అంటించాలి. ఈ నియమాన్ని అతిక్రమించిన వాహనాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ వెల్లడించింది. నిబంధనలు పాటించకపోతే మోటారు వాహన చట్టం కింద రూ. 5000 జరిమానా విధిస్తారు. ఈ స్టిక్కర్లు 2012-13లో ప్రవేశపెట్టబడిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్‌లో భాగంగా తీసుకొచ్చారు. ఆ తరువాత 2019 నాటికి అన్ని వాహనాలను ఈ స్టిక్కర్లు తప్పనిసరి అంటూ ఢిల్లీ రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది. వాహనాలకు కలర్ కోడెడ్ స్టిక్కర్లను అతికించని వాహనదారులు జరిమానా చెల్లించడం మాత్రమే కాకుండా.. పొల్యూషన్ సర్టిఫికెట్ కూడా పొందలేరు. నిబంధనల ప్రకారం, డీజిల్ వాహనాలకు నారింజ రంగు స్టిక్కర్లు, పెట్రోల్ %ఽ% సీఎన్‌జీ వాహనాలకు లేత నీలం రంగు స్టిక్కర్లు.. మిగిలిన అన్ని వాహనాలకు బూడిద రంగు స్టిక్కర్లు తప్పనిసరిగా అతికించాలి.

# దానం...మాటిక్కడ...మనస్సు అక్కడ

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్లమెంట్ ఎన్నికలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అంత చేసినా పార్టీలో తగిన ప్రాధాన్యత దొరకడం లేదని తెగ ఫీలై పోతున్నారంట.. అందుకే ఏఐసీసీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గాంధీభవన్ లో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్నారంట? దాంతో ఇప్పుడు మాజీ మంత్రి దానం రాజకీయ భవితవ్యంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చ జరుగుతోందిప్పుడు. ఫైర్ బ్రాండ్‌గా పేరుంది.. అధికార పార్టీ లో ఉన్నా.. ప్రతిపక్ష లో ఉన్న ఆయన తీరే సెపరేటు.. ఏది రైట్ అనిపిస్తే అదే మాట్లాడుతారు?ఏది కరెక్ట్ అనిపిస్తే అదే చేస్తారు.. ఆ దూకుడుతోనే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఓవర్‌నైట్ కాంగ్రెస్‌లోకి వచ్చేశారు .. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై ఎంపీగా కూడా పోటీ చేశారు.. ఇంతకీ ఎవరి గురించి మాట్లుడుకుంటున్నామో మీకు ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది.. ఎస్ ఆయన ఎవరో కాదో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్. హైదరాబాద్‌లో దానం నాగేందర్ హవా మాములుగా ఉండేది కాదు. ఏ కార్యక్రమం చేపట్టినా? ఏం మాట్లాడినా? దానం మార్క్ కనబడుతుండేది.. అలాంటి దానం సడన్ గా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారిందిప్పుడుగత ఎన్నికల్లో ఖైరాతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. 2004లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అప్పుడు కాంగ్రెస్ పవర్‌లోకి రావడంతో పార్టీ మార్చేసిన చరిత్ర ఆయనది. తర్వాత కాంగ్రెస్‌లో ఉంటూ గులాబీ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ మార్చేశారు. అదే సీన్ మళ్లీ రిపీట్ చేసి మళ్లీ కాంగ్రెస్ పంచకు చేరారు. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేస్తే అనర్హత పడుతుందని తెలిసినా సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు.గెలిస్తే ఓకే.. ఓడిపోయినా పార్టీలో పరపతి పెరిగి, అనుకున్నది సాధించుకోవచ్చని ఆయన లెక్కలు వేసుకున్నారంట. తీరే చూస్తే దానం నాగేందర్ ఏది అడిగినా పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదంట. ఎలాంటి ప్రపోజల్స్ పెట్టినా



పట్టించుకోవడం లేదట. దీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు హైదరాబాద్ సిటీ పరిధిలో మాత్రం ఎమ్మెల్యే లేరు. ఆ లెక్కలతో పార్టీలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదనే చర్చ దానం వర్గీయుల్లో నడుస్తోందిఆ క్రమంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకొని హైడ్రాకి రూపకల్పన చేసింది. హైడ్రా పనితీరు పై దానం బహిరంగంగానే ఘాటుగా విమర్శలు చేశారు. పేద ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని? ఎమ్మెల్యేగా అది తన బాధ్యతంటూ పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. హైడ్రా విషయంలో దానం దూకుడు ప్రభుత్వానికి కొంత మైనస్ అయిందనే టాక్ ఉంది. దానికి తగ్గట్లే దానం వ్యాఖ్యల తర్వాత మరికొందరు హైడ్రాకు వ్యతిరేకంగా నోరు విప్పారు.ఆ నోటి దూకుడు వల్లే కాంగ్రెస్ పెద్దలు దానం నాగేందర్‌ను పట్టించుకోవడం మానేశారంట. ఒక దశలో దానం తిరిగి బీఆర్ఎస్ గూటికి వెళ్తారనే ప్రచారం కూడా రాజకీయ వర్గాలో వినిపించింది. అదలా ఉంటే సిటీలో విఐపీల కార్యక్రమం ఏది జరిగినా దానం నాగేందర్ నేనున్నానంటూ ముందుకొచ్చేస్తారు. హోర్టింగులు, ఫ్లెక్సీలతో తెగ హడావుడి చేస్తారు. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి నానా పాట్లు పడతారు. దివంగత వైఎస్ హయాంలో మంత్రిగా పనిచేసినప్పటి నుంచి ఆయన హడావుడి అలాగే ఉండేది.అయితే తాజాగా ఏఐసిసి పిలుపు ఇచ్చిన కార్యక్రమానికి దానం నాగేందర్ దూరంగా ఉన్నారు. నేషనల్ హెరల్డ్ పత్రిక వివాదం కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జషీట్లో చేర్చింది. దానికి వ్యతిరేకంగా ఏఐసీసీ దేశ వ్యాప్తంగా ధర్నా, నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈడీ కార్యాలయం ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఆ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి వక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సహా మంత్రులు, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు . కానీ దానం మాత్రం ఆ కార్యక్రమానికి దుమ్మా కొట్టారు.మరోవైపు మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో గాంధీభవన్లో పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశం కూడా జరిగింది ఈ సమావేశానికి కూడా దానం నాగేందర్ అటెండ్ అవ్వలేదు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేశారు. ఈ సమావేశాలకు కాంటెస్టెడ్ అభ్యర్థులతో పాటు, ముఖ్యనాయకులు హాజరు కావాలని పార్టీ చెప్పింది కానీ అలాంటి కీలక సమావేశానికి సైతం దానం దూరంగా ఉన్నారు.దాంతో దానం నాగేందర్ వైఖరి కాంగ్రెస్‌లో హాట్ టిపిక్‌గా మారింది. దానం కిదర్ హై అన్న చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా దానం నాగేందర్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారానికి మరింత బలం చేకుర్చిన్నట్లైంది. మరి చివరకు దానం దారేటు? పార్టీ లో కొనసాగుతారా? లేక మరోసారి ఏదైనా సంచలన నిర్ణయం తీసుకుంటారా? అన్న ఆసక్తి పొలిటిక్స్ సర్కిల్స్‌లో నెలకొంది.

# వివాదాల స్మిత... సబర్వాల్

**హైదరాబాద్ :** కెసిఆర్ హయాంలో చక్రం తిప్పిన స్మితా సబర్వాల్ ?. ఆ తర్వాత లూప్ లైన్ లో పడిన కూడా ఎక్కడ తగ్గడం లేదు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించే ఊపులో ఉన్న స్మిత కి ఇటీవల తిరిగి రేవంత్ సర్కార్ ఫోకల్ పోస్టు కేటాయించింది. ఇచ్చిన పనిపై కంటే ఎక్స్ట్రా కర్రిక్యులర్ యాక్టివిటీస్ తో? స్మిత.. కోరి వివాదాలు తెచ్చుకుంటున్నారూ. కొన్నిసార్లు వివాదాలే ఆమెను చుట్టుముడుతున్నాయి. తెలంగాణ సీనియర్ ఐఏఎస్ లో అందరికంటే ఎక్కువగా స్మిత సోషల్ మీడియాను వాడుతుంటారు.అంతేకాదు తనని తాను చాలా పెద్ద ఇంటలెక్చువల్, ఎంపవార్డ్ ఉమెన్ గా ఎక్కడ వీలైతే అక్కడ ఎస్టాబ్లిష్ చేసుకుంటూ ఉంటారు. ఇటీవల ఆమె ఓ ఎక్స్ మెసేజ్‌కు రియాక్ట్ అవడం పోలీసు నోటీసులదాకా వెళ్ళింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆమె పెట్టిన ఎక్స్ మెసేజ్‌కు సంబంధించి? గచ్చిబౌలి పోలీసులు ఈ టూరిజం సెక్రెటరీకి నోటీసులు జారీ చేశారు. ఫేక్, ఏఐ జనరేటెడ్ ఫోటోలను సోషల్ మీడియాలో రీపోస్ట్ చేశారన్నది స్మితా సబర్వాల్ పై నమోదైన అభియోగం. ప్రస్తుతం హైదరాబాద్‌లో మిస్ వాల్డ్ పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో కీలకంగా ఉన్నారు స్మిత. అది ప్రతిష్టాత్మ ఈవెంట్ కావడం, పైగా టూరిజం సెక్రెటరీగా ఉండి బయట ఫోకస్డ్ పొజిషన్ కావడంతో? ఆమె పోస్ట్‌ను సీరియస్‌గా తీసుకుంది రేవంత్ సర్కార్. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఫేక్ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు ఆమె మీద కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు చెప్తున్నారు. గతంలో కూడా ఇలాగే చాలాసార్లు తన ట్వీట్స్‌తో వివాదాస్పదం అయ్యారామె.ఐఏఎస్‌గా ఎంపికయ్యే వారికి ఎలాంటి వైకల్యం ఉండకూడదని, కాళ్లు చేతులు సక్రమంగా ఉండాలంటూ? స్మిత చేసిన ట్వీట్ జాతీయ స్థాయిలో తీవ్ర దుమారం రేపింది. సాటి ఐఏఎస్‌లు



కూడా ఆమె వైఖరిని తీవ్రంగా తప్పు పట్టారు. చివరికి క్షమాపణలు చెప్పుకునేదాకా వెళ్ళింది వ్యవహారం. ఇక ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి స్మితా సభర్వాల్ వాహనానికి లక్షల రూపాయలు చెల్లించడాన్ని ఆడిట్ అధికారులు తప్పు పట్టారు. తొమ్మిదేళ్ళలో దాదాపు 61లక్షల రూపాయల్ని స్మితా వాహనానికి చెల్లించడం వివాదాస్పదమైంది. ఆ వ్యవహారం కూడా నోటీసులదాకా వెళ్ళింది. కానీ? ప్రభుత్వ ఉన్నతాధికారిగా పని చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం పైనే ఇప్పుడు తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో అధికారిగా కొనసాగడం ఇష్టం లేకపోతే? ఆమె పోస్టు నుంచి తప్పుకోవాలి కానీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయినా తనని తాను చాలా తెలివైన, ఇంటలెక్చువల్ పర్సన్ గా సెల్ఫ్ ప్రమోట్ చేసుకునే స్మిత సబర్వాల్ ఒక ఏఐ ఫేక్ ఫోటో ని ఎలా గుర్తించలేకపోయారు? అంత గుడ్డిగా ఫోటోని సోషల్ మీడియాలో ఎలా పోస్ట్ చేశారు అని ప్రశ్నిస్తున్నారు సీనియర్లు.చిన్న చిన్న ఉద్యోగులు తెలిసీ తెలియక తప్పులు చేస్తే? సస్పెన్షన్లు, డిస్మిస్ చేసే ఉన్నత అధికారులే ఇలాంటి పనులు చేస్తే ఎలాగన్న ప్రశ్నలు వస్తున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇలా నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సోషల్ మీడియాలో మెసేజ్‌లు పెట్టడం సరైన పద్ధతి కాదంటున్నాయి సచివాలయ వర్గాలు. కెసిఆర్ ప్రభుత్వంలో అంతా తానై నడిపించిన స్మితా.. ప్రస్తుతం ఉనికి చాటు కునేందుకే ఇలాంటి మెసేజ్‌లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు అధికార పార్టీ నేతలు. అయినా? వివాదాలు స్మితకు కొత్త కాదు. ఎప్పుడూ ఏదో ఒక గొడవని నెత్తినేసుకు తిరగడం ఆమెకు అలవాటే.సీనియర్ ఐఏఎస్‌లు సాధారణంగా?. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తమదైన శైలిలో తీసుకువెళ్ళడం, అభివృద్ధిలో తమ ముద్ర కనిపించేలా సంస్కరణలు తీసుకురావడం వంటివి చేస్తుంటారు. కానీ?. అందుకు భిన్నంగా స్మిత అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడం, సాఫీగా సాగుతున్న పనిలో కల్పించుకుని వివాదాస్పదం చేయడం అలవాటైపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో? కంచ గచ్చిబౌలి భూములపై స్మిత పెట్టిన మెసేజ్‌కు రియాక్షన్‌గా పోలీసులు నోటీసుతోనే సరిపెడతారా? లేక అంతకు మించి ముందుకు వెళతారా అన్నది చూడాలి. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్మిత సబర్వాల్?. ఎక్స్ట్రార్డినరీ ఆఫీసర్ల వ్యవహరించారు. అంతేకాదు ఆమె ఐఏఎస్ అధికారిగా కంటే బి ఆర్ ఎస్ సీనియర్ నేతలాగే వ్యవహారాలు నడిపారు . ప్రతిరోజు ఏదో ఒక వ్యవహారంలో దూరి, తన ఉనికిని చాటుకోవడం కోసం స్మితా సబర్వాల్ చేస్తున్న పనులు చూసి సీనియర్లు నవ్వుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడం లేదు?



-మొదటిపేజీ తరువాయి

మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయటపెట్టాలనే భాజపా పోటీ చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు.

# సరస్వతి పుష్కరాల కోసం యాప్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇప్పటికే రూ.25 కోట్లు మంజూరు చేసింది. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు.కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఒక సమగ్ర గైడ్‌లా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ యాప్ ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం,



ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు, మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి. అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్‌లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.

## తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలం..



**హైదరాబాద్ :** తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలంపై సీఎం రేవంత్ సర్కార్ సీరియస్ అయ్యింది. సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరా తీసింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే సెక్రటరియేట్ మొత్తం 246 సీసీ కెమెరాలు మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. సీఎం ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలతో పాటు కీలకమైన 6వ అంతస్తులో భద్రత పెంచాలని నిర్ణయం తీసుకున్నాయి. సాధారణ ప్రజలు ఎంట్రీ అయ్యే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు ఇన్‌సైడ్ ఎంట్రీ వద్ద మరోసారి చెకింగ్ చేయనుంది. సెక్రటరియేట్‌లో రెండంచెల భద్రత వలయాన్ని ఎస్పీఎఫ్ మోహరించింది.

## భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది

-మొదటిపేజీ తరువాయి



అన్ని చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.

**రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలు నిలిపివేశారు: మంత్రి తుమ్మల**

పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుంది"అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## రోహిత్ చట్టాన్ని అమలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నారని తెలిపారు. రజతోత్సవాలు బీఆర్ఎస్ పార్టీకా, టీఆర్ఎస్ పార్టీకా అని ప్రశ్నించారు. రజతోత్సవ బ్యానర్‌లో బీఆర్ఎస్ అని ఉంటుందా.. టీఆర్ఎస్ అని ఉంటుందా అని నిలదీశారు. కేటీఆర్ మళ్లీ చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలను స్మరించుకున్నారని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఏముందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై ఎంపీ చామల కిరణ్ ఏమన్నారంటే...**

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి చేసేదేముందని ప్రశ్నల వర్షం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కురిపించారు. తుపాకీ రాముడు కేటీఆర్ బాధ ఏంటో అర్థం కావడం లేదన్నారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కళ్లముందు జరిగిన చరిత్రను కేటీఆర్ వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. గాంధీ, నెల్సన్ మండేలా లాగా కేసీఆర్ ఫీల్ అవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వనున్నట్లు సమాచారముందని అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బీసీ నేతకు అవకాశం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ కులగణన ఫలితమే బీఆర్ఎస్ పార్టీ బీసీని అధ్యక్షుడిగా నియమిస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఒసాకా ఎక్స్ పో ప్రారంభించిన రేవంత్




**హైదరాబాద్ :** జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జోన్‌ను రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్‌పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్‌పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది.తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

# సంపాదకీయం

## మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృ తిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటేచాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూపరిరక్షణపై అవగాహనకోసం కూడా ప్రత్యేక కార్యక్రమా లు అవసరమవుతున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపు కుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం.ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపు తున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

# కృత్రిమ మేధ అద్భుతమా, అనర్థమా?




కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎఐ) అనే పదం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా చర్చింపబడుతూ విశ్వవ్యాప్త అంశంగా మారింది. ఫోన్‌ని ముఖగుర్తింపుతో అన్‌లాక్ చేసిన క్షణం నుండి ఇష్టమైన వివిధ రకాల స్ట్రీమింగ్ సర్వీసెస్‌పై వ్యక్తిగతమైన సిఫార్సులను చేసే వరకు కృత్రిమ మేధస్సు నిశ్శబ్దంగా తెరవెనుక పనిచేస్తుంది. ఇది మానవ మేధస్సును అనుకరించే, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన సాంకేతిక వ్యవస్థ. కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాక్టికల్ ఆటోమేషన్ వంటి వివిధ సాంకేతిక విభాగాలను కలిగి ఉంటుంది. కృత్రిమ మేధస్సు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. అయితే, మానవ ప్రగతికి దీని ప్రయోజనాలు చాలానే ఉన్నప్పటికీ, దీనిని దుర్వినియోగపరచడం వల్ల మానవ మనుగడకి చాలా అనర్థాలే ఉన్నాయనేది చాలామంది విశ్లేషకుల వాదన. అందుకే, కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనే ప్రశ్నపై సమగ్రంగా చర్చించుకోవడం అవసరం. అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తూ మానవ సమాజాన్ని శాసిస్తున్న కృత్రిమ మేధస్సు వివిధ రంగాలలో సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చి అనేక ప్రయోజనాలను సమాజానికి చేకూరుస్తుంది. ఎఐ ద్వారా పరిశ్రమల్లో మానవీయ జోక్యం లేకుండానే పనులు జరిగిపోతున్నాయి.తయారీ, లాజిస్టిక్స్, డేటా ఎనలిసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ వేగాన్ని పెంచుతోంది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో చిప్ డిజైన్, ప్రోగ్రామింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. ఎఐ ఆధారిత రోగ నిర్ధారణ వ్యవస్థలు (ఎఐ డయాగ్నోస్టిక్స్) అధిక నాణ్యతతో, తక్కువ సమయంలో వ్యాధులను గుర్తిస్తున్నాయి. కృత్రిమ అవయవాలు (ఆర్టిఫీషియల్ ఆర్గాన్స్) అభివృద్ధి అవుతున్నాయి. స్మార్ట్ వైద్యసహాయ సిస్టమ్స్, రోబోటిక్ సర్జరీలు, ఎఐ -ఆధారిత డ్రగ్ డిస్కవరీ వల్ల చికిత్స మరింత ప్రభావవంతంగా మారింది. ఎఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన విద్యా విధానాలు (పెర్సనలైజ్డ్ లెర్నింగ్) విద్యార్థుల విద్యను మెరుగుపరుస్తున్నాయి. బహుభాషా అనువాద సాధనాలు (లాంగ్వేజ్ ట్రాన్స్లేషన్ టూల్స్) విద్యను అందరికీ సులభతరం చేస్తున్నాయి.

వర్చువల్ టీచర్లు, చాట్‌బాట్ లెర్నింగ్ అసిస్టెంట్లు విద్యార్థులకు సహాయంగా ఉంటున్నాయి. ఎఐ ఆధారిత మార్కెట్ విశ్లేషణలు వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తున్నాయి. ఫ్రాడ్ డిటెక్షన్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో మోసాలను తగ్గిస్తోంది. కస్టమర్ సపోర్ట్‌లో చాట్‌బాట్లు, వాయిస్ అసిస్టెంట్లు మెరుగైన సేవలను అందిస్తున్నాయి. ఎఐ ఆధారిత స్వయంచాలక వాహనాలు (అటానమస్ వెహికల్స్) రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నాయి. డెలివరీ డ్రోన్లు, ఆటోమేటెడ్ లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా వేగవంతంగా మారింది. స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతున్నాయి. రహదారి భద్రత పెంపు తదితర రంగాల్లో ఎఐ సహకరిస్తోంది. గేమింగ్, కంటెంట్ సజెస్టషన్ సిస్టమ్స్ వంటి వేదికల్లో ఎఐ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్రస్తుత సమయంలో అత్యంత ఆధునిక సాంకేతిక విలువలతో, వ్యయంతో నిర్మిస్తున్న భారీ సినిమాలలో కృత్రిమ మేధస్సును విరివిగా వాడుతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ఒక కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంగా మారింది. ఇది మన దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంలో, పరిశ్రమల వృద్ధిలో, ఆరోగ్య సంరక్షణ, విద్య, రవాణా మొదలైన అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అయితే, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సాంకేతికతను దుర్వినియోగం చేయడం వలన కొన్ని అనర్థాలను కూడా మానవ సమాజం ఎదుర్కొనవలసి వస్తుం ది. ఎఐ వల్ల మానవులకు పని అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆటోమేషన్ వల్ల అనేక ఉద్యోగాలు క్రమంగా అంతరించిపోతున్నాయి. ముఖ్యంగా కస్టమర్ సపోర్ట్, మాన్యుఫ్యాక్చరింగ్, డ్రైవింగ్ రంగాల్లో పని చేస్తున్నవారికి ఇది ముప్పుగా మారింది. ఎఐ ఆధారిత సర్వైలెన్స్ సిస్టమ్స్ వ్యక్తిగత గోప్యతను ప్రమాదంలో పడేస్తున్నాయి. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా తప్పుడు వీడియోలు, ఫేక్ న్యూస్ సృష్టించడం సాధ్యమవుతోంది. హ్యాకింగ్, సైబర్ మోసాలకు ఎఐ వాడబడే అవకాశముంది. ఎఐ అనేక రంగాల్లో పూర్తిగా ఆధిపత్యం చెలాయిస్తే, మానవ నియంత్రణ తగ్గిపోతుంది.

ఎఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు (అటానమస్ వెపన్స్) భవిష్యత్తులో మానవాళికి ముప్పుగా మారవచ్చు. ఎఐ తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ నైతికంగా సరైనవిగా ఉండవు. ఎఐ డేటాను తప్పుగా ఉపయోగించుకుంటే, అన్యాయ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎఐ ఆధారిత నియామక ప్రక్రియల్లో (హై రింగ్ సిస్టమ్స్) వివక్షత కనిపించవచ్చు. మనుషులు ప్రతి చిన్న విషయానికి కృత్రిమ మేధస్సుపై ఆధారపడుతూ ఉంటే తమ ఆలోచన శక్తిని క్రమక్రమంగా కోల్పోతారు. తద్వారా మనుషుల్లోని అద్భుతమైన సృజనాత్మక శక్తి క్రమక్రమంగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఎఐ ఆధారిత రోబోట్లు, వర్చువల్ అసిస్టెంట్స్ వల్ల మానవ సంబంధాలు దెబ్బతిని మనిషి ఒంటరిగా మిగిలిపోయి తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఏఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు, మోసపూరిత టెక్నాలజీ మానవ సమాజానికి ముప్పుగా మారవచ్చు. కృత్రిమ మేధస్సు అనేది మనిషి సృజించిన ఒక గొప్ప సాంకేతిక అద్భుతం. కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనేది దాని ఉపయోగం, ప్రయోజనాలు, పరిమితులను మనం ఎలా నిర్వహిస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. దీనిని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే, మానవుని జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అద్భుత సాధనంగా మారుతుంది. కానీ, ఈ ఎఐను ఉపయోగించడంలో నిర్దిష్టమైన నియంత్రణ లేకపోయినా, నైతిక మార్గదర్శక సూత్రాలను పాటించకపోయినా, చట్టపరమైన వ్యవస్థల ఆధీనంలో లేకపోయినా, సాంకేతిక అద్భుతంగా కొనియాడబడుతున్న ఈ కృత్రిమ మేధస్సు మా నవ సమాజానికి ప్రమాదకరమైన అనర్థంగా మారే అవకాశం పుష్కలంగా ఉంది. అందువల్ల, ఈ సాంకేతిక అద్భుతాన్ని అభివృద్ధి పరిచే దశలోనే సరైన నైతిక మార్గదర్శకాలను అనుసరించేలా, మానవ నియంత్రణ విధానాలను పాటించేలా, చట్టాల పరిమితులకు లోబడి పని చేసేలా దాని సాంకేతిక వ్యవస్థను సృజించాలి. సరైన నిబంధనలను, నైతిక మార్గదర్శక సూత్రాలను, మానవత్వ విలువలను, చట్టపరమైన పరిమితులను పాటిస్తే కృత్రిమ మేధస్సు నిజంగా ఓ అద్భుతమే. పాటించకపోతే సమాజానికి ఓ అనర్థమే.

# త్రిశంకు స్వర్గంలో ఇంటర్ విద్య

పదవ తరగతి పరీక్షలు అవగానే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రతినిధులు, మరో మాటలో చెప్పాలంటే ఏజెంట్లు తల్లిదండ్రుల వెంటపడి అడ్మిషన్ల తంతు పూర్తి చేసుకుంటున్నారు. కొన్ని కళాశాలలైతే వేసవి సెలవుల నిబంధనలు తుంగలో తొక్కి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నిరోధించాలసిన విద్యాశాఖ ఓ పత్రికా ప్రకటన జారీ చేసి కళ్ళు మూసుకుంటుంది. అటు ఉన్నత విద్య డిగ్రీకి, ఇటు ప్రాథమిక విద్యకు మధ్య ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైన పునాది అంశం కావడంతో తల్లిదండ్రులు కాస్తా ఇంటర్‌పై ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కనుక దానిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు కళాశాలలు యాజమాన్యం ఇంటర్ విద్య ను కీలకమైన వ్యాపారంగా స్వీకరించింది. ఒకప్పుడు ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ కళాశాలలే కీలక అంశంగా ఉండేవి. ప్రభుత్వ కళాశాలలోనే చదువుతూ ఎంసెట్ కోచింగ్ కు సబ్జెక్టులవారీగా బయట తీసుకునేవారు. ప్రైవేటు కళాశాలలు కుప్పలుతెప్పలుగా వెలిసిన తర్వాత బోధన, కోచింగ్ ఒకే చోట లభించడంతో ప్రైవేటు కళాశాలలు వైపు విద్యార్థులు మరలుతున్నారు. కీలకమైన గణితం, సైన్స్ ప్రాధాన్యత ఉన్న ఇంటర్ గ్రూపుల కోసం ప్రైవేటు కళాశాలలు, కార్పొరేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇక ఫీజులు కట్టలేని పేదలు మాత్రమే అరకొర ప్రభుత్వ కళాశాలలో చేరి కామర్స్, ఆర్ట్ లాంటి హెచ్‌ఇసి, సిఇసి లాంటి గ్రూపుల్లో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు ఉన్న గురుకుల పాఠశాలలు 500 వరకు ఉండగా, కేవలం ఇంటర్మీడియట్ బోధిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 469 మాత్రమే ఉన్నాయి. ఇక ప్రైవేటు రంగంలో ఇంటర్మీడియట్ బోధించే కళాశాలల సంఖ్య 1385 ఉన్నాయి. అంటే ప్రైవేటు రంగంలోనే జూనియర్ కళాశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇక కార్పొరేట్ కళాశాలలు అయితే ఒక్కో పట్టణం లో పది జూనియర్ కళాశాలలు బ్రాంచీలు పెట్టి నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే బోధిస్తారు. ఇంటర్మీడియట్ బోధించే లెక్చరర్లు పిజి టీచర్లు ప్రభుత్వ రంగంలో 6,992 మంది ఉన్నారు. ఇంత మంది లెక్చరర్స్ ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు నానాటికీ తీసికట్టు నాగంబొట్టు అనే సామెత గా మారింది. జూనియర్ కళాశాల వ్యవస్థ పతనంలో చాలా కారణాలు ఉన్నాయి. ఇక్కడ బోధించే ఉపాధ్యాయులు తమ క్యాచ్‌మెంట్ ఏరియాలోని విద్యార్థులను తమ కళాశాలలో చేరమని కనీసం అడగరు. జూనియర్ కళాశాలల్లో సరైన మానెటరింగ్ ప్రక్రియ ఉండడం లేదు. జూనియర్ లెక్చరర్ల నియామకంలో కూడా పిజి అరకొర పూర్తి చేసిన బోధనేతర సిబ్బందిని ప్రమోషన్లపై లెక్చరర్లుగా



నియమించడం కూడా ఒక రకంగా విద్యా ప్రమాణాల తరుగుదలకు కారణం అవుతున్నది. ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధించే లెక్చరర్లు అన్ని సబ్జెక్టులకు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య మాత్రం అందుకనుగుణంగా లేదు. నూతన విద్యా విదానం 2020 ప్రకారం, విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 2ం3ం3ం4 ప్యాట్రన్ ప్రకారం 9, 10 తరగతుల్లో ఇంటర్ విద్యను పాఠశాలలోనే నిర్వహించవలసి ఉంది. కానీ, చట్టం వచ్చి 15 ఏళ్ళు అయినా ఆ ప్యాట్రన్ అమలు జరపడంలో ఇంకా ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇంటర్ కళాశాలల్లో బోధించే జూనియర్ లెక్చరర్స్ కూడా ఇంటర్మీడియట్ విద్యను పాఠశాలలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇంటర్ విద్య పాఠశాలలో కొనసాగించడం వలన ప్రైవేటు కళాశాల వ్యవస్థ కొంతలో కొంతైనా దెబ్బ తింటుంది. సామాన్య ప్రజలకు ఇంటర్మీడియట్ చదువులో ఫీజులు భారం కూడా తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వాలు ఎంతసేపు ఉన్న వ్యవస్థలను డొలుపుకుపోయో ధోరణి తప్ప నూతన మార్పులు స్వీకరించే పరిస్థితి లేదు? ఇంకా ప్రైవేటు జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ కళాశాలలు ఫీజులదందా మామూలు గా లేదు. ఒక్క 'డే' స్కాలర్‌కే లక్ష రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారు.

ఇక రెసిడెన్షియల్ కళాశాలలోనైతే రెండు లక్షల నుండి మూడు లక్షలు దండుకుంటున్నారు. మొదట విద్యార్థుల చేర్చుకుని వరకు సౌమ్యంగా కనిపించిన యాజమాన్యం ఫీజులు వసూలు సమయానికి కఠినంగా మారుతున్నారు. సామాన్యుల ఆర్థిక స్థితిగతులు కూడా ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోకుండా వేధింపులకు గురిచేస్తారు. పిల్లలను కూడా మానసికంగా, భౌతికంగా చేసే వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. ప్రైవేటు కళాశాలలు ఎక్కువ మంది ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు నడపడం వలన పరోక్షంగా ప్రభుత్వం మద్దతు కూడా వీరికి అన్యోపదేశంగా లభిస్తుంది. ఇకపోతే ఇప్పటికే ఇంటర్మీడియట్ అనుబంధంగా ఉన్న గురుకుల పాఠశాల అనుభవాలు తీసుకొని కొన్ని పాఠశాలల్లోనైనా ఇంటర్ అందుబాటులోకి వస్తే బాలికల డ్రాప్‌అవుట్స్ సంఖ్య, బాల్యవివాహాలు సంఖ్య కొంత వరకు తగ్గే అవకాశం ఉంది. ఇక పాఠశాల ఇంటర్ విద్యలో పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయాల్సిన అవసరం ఉంది. లేబరేటరీ టెక్నీషియన్, నర్స్ శిక్షణ, పారిశ్రామిక శిక్షణ, కంప్యూటర్ విద్య, కృత్రిమ మేధ, ఫ్యాషన్ డిజైన్, అగ్రికల్చర్, సిరికల్చర్, హార్టికల్చర్ లాంటి వృత్తి విద్యా కోర్సులు చేర్చడం వలన బడుగుబలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం జరగడంతోపాటు ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలుకు ప్రాణప్రతిష్ట చేసినట్లు అవుతుంది. ఈ దశలో ఎంసెట్ లాంటి శిక్షణతో పాటు, లైంగిక విద్య, నైతిక విద్య సైతం బోధించడం ఇంటర్మీడియట్ స్థాయిలో సామాజిక అవసరంగా భావించాల్సి ఉంటుంది. అంతేకాక, ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థుల మాతృభాషను లాంగ్వేజ్‌గా తప్పనిసరిగా చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రైవేటు కళాశాలలు వేసవి సెలవులులో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంగీష్, తెలుగు, సంస్కృతం లాంటి లాంగ్వేజ్ సిలబస్ పూర్తి చేసుకొని ఇంకా సమయమంతా గణితం, సైన్స్ బోధనపై దృష్టి పెట్టడం వలన ప్రవేశ పరీక్షలలో రాణిస్తున్నారు. ఒత్తిడి లేని, స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్య ఒక్క ప్రభుత్వ రంగంలోనే లభిస్తుంది. కనుక కీలకమైన ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థిని తమ భవిష్యత్ లక్ష్యాల వైపు మళ్ళించే శాస్త్రీయ విద్య తప్పనిసరిగా అవసరం అవుతుంది. తాము ఇంటర్మీడియట్ స్థాయిలో నేర్చుకునే విద్య జీవితానుభవంలో ఉపయోగపడేది. తమ ఉపాధి అవకాశాలు కల్పించేదిగా, కనీసం పెంచేదిగా ఉండాలి. ఆ దిశగా ప్రభుత్వ ఆలోచనలు ఉండాలని, ఇంటర్ విద్యలో గౌరవప్రదమైన సంస్కరణలు రావాలని కోరుకుందాం. ఇంటర్ చదువుత్రిశంకు స్వర్గంలా కాకుండా విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే సంపూర్ణ అనుభవాలు, నైపుణ్యాలు నేర్పేదిగా, తీర్చిదిద్దేది గా ఆ మార్పులు ఉండాలని కోరుకుందాం

# రూ.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**స్ట్రాం వాటర్ పైప్ లైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి..**

**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో రూ.70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సోమవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పైప్లైన్ పనులు చేపట్టే సమయంలో పెద్ద పెద్ద బండ రాళ్లు అధికంగా ఉన్నందున జాగ్రత్తగా పనులు చేపట్టాలని సూచించారు.1000 ఎం.ఎం.డయా పైప్ లైన్ వేస్తున్నందున ఎక్కడ కూడా లెవెల్స్ లో కానీ, నాణ్యతలో లోపం జరగకుండా చూడాలని అధికారులని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా పైప్ లైన్ పనులు జరుగుతున్న సమయాన కాలనీ ప్రజల సీవరేజ్ పైప్ లైన్,వాటర్ పైప్లైన్ డ్యామేజ్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,డ్యామేజ్ అయితే కాంట్రాక్టర్ తప్పకుండా విరిగిన పైప్ లైన్,లను వెంటనే రిపేర్ చేయించాల్సిందిగా ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ బాలకృష్ణ గౌడ్ శ్యామ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, గఫూర్ వెంకటేశం గుప్త సందీప్ మనోజ్ రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యల నివారణకి సమతుల ఆహారం స్వీకరించాలి




**సంతులిత,పౌష్టిక ఆహారంపై ప్రసంగిస్తున్న వైద్యాధికారి డా.వి.సౌశీల్య**

**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్,జీవ శాస్త్రాల ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ పిఓజె. విశ్వనాథ్ కుమార్ కార్యక్రమం సమన్వయం చేయగా,ముఖ్య అతిథిగా ఉప్పల్ పట్టణ ప్రాంతీయ ఆరోగ్య పరిరక్షణ కేంద్రం వైద్యాధికారి డా.సౌశీల్య విచ్చేశారు.ముఖ్య అతిథి వైద్యాధికారి డా.వి.సౌశీల్య మాట్లాడుతూ. మహిళలలో రక్తహీనత పిల్లలలో పౌష్టికాహార లోపం రాకుండా సమతుల ఆహారం తీసుకోవడం అవసరం అన్నారు.వయస్సు లింగం, శ్రమస్థాయి ఆధారంగా మన శరీరానికి అవసరమయ్యే పోషక పదార్థాలను తగు పాళ్ళలో కార్బోహైడ్రేట్లు ప్రొటీన్లు,కొవ్వు పదార్థాలు విటమిన్లు, ఖనిజాలు నీరు మొదలైన పోషకాలను అందించేదే సమతుల ఆహారం అంటారని తెలిపారు.మన ఆహారంలో ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పిల్లలలో ఊబకాయం సమస్యపై వైస్ ప్రిన్సిపాల్ డా. రవిప్రసాద్ ఫాస్ట్ ఫుడ్ సంస్కృతిపై ఆందోళన వ్యక్తపరచారు.వివిధ రకాల పప్పులు పాలు, పండ్లు, గింజలు కాయగూరలు, ఆకుగూరలు తగు పాళ్ళలో స్వీకరించాలని కోరారు.సభలో ఆరోగ్య సిబ్బంది భోగ ప్రకాష్ ఎ.కావేరి జి.వెంకట్రావు,కళాశాల అధ్యాపకులు కె.గీత డా.సిహెచ్ సత్యనారాయణ, జె.విశ్వనాథ్ కుమార్,వదాన్యులు నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. డా.ఎన్.రాజశ్రీ, పి.విజయ్ కుమార్,డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ డా.వి.చంద్రకళ, డా.పి.వెంకటేశ్వర్లు,జి.మమత భాగ్యలత విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత మంచినీటి సరఫరా డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి





**ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత ఎంఎ జలీల్ పాషా**

**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** రామంతపూర్ పరిధిలోని పలు కాలనీలలో కలుషిత మంచినీటి సరఫరా జరుగుతోందని,డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని వాటిని పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,జలమండలి జిఎం సంతోష్ కుమార్, లను కలిసి ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎ జలీల్ పాషా ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎంఎ జలీల్ పాషా మాట్లాడుతూ... చాలా రోజులుగా శ్రీనగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని కాలనీలో మంచినీరు డ్రైనేజీతో కలిసి నీటి సరఫరా జరుగుతుందని డ్రైనేజీలు నిత్యం పొంగిపొర్లుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన కమిషనర్ వెంటనే ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదును తెలియజేసి సమస్యను పరిష్కరించాలని ఈఈ. హరిలాల్ కు సూచించారు.జలమండలి జిఎం స్పందిస్తూ కలుషిత నీటి నీరు సరఫరాయితున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చెంచుల్,రబ్బానీ భాయ్, రఫీక్ భాయ్ జంగారెడ్డి, అరుణ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ నెమలి అనిల్ ఆహ్వానం మేరకు నెమలి శ్రవణ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ,కోయల కొండరాజేష్, నాగరాజ్ ప్రవీణ్ అరుణ్ సందీప్ నవీన్,వరుణ్,రఘు,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** నేను ఊర్లో లేని సమయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించడం జరిగింది.లబ్ధిదారుల జాబితాలో నా భార్య బండి ఉమాదేవి పేరున ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది.ఈ విషయం తెలుసుకొని వెంటనే మున్సిపల్ కమిషనర్ కి నా భార్య పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అర్హుల జాబితా నుండి తొలగించి అర్హులైన నిరుపేదలకి ఇల్లు మంజూరు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది.నాపై గిట్టనివారు కొన్ని వాట్సప్ గ్రూప్ లలో ఈ విషయాన్ని హైలెట్ చేసి నాపై కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే కార్యక్రమాన్ని ఇకనైనా మానుకోవాలి..కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలని నిజం చేయడం,అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడతాయి.టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ తెలిపారు.ఊరికె వస్తుందంటే ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేసే ఈ రోజుల్లో తన నిజాయితీ చాటుకుని అందరికీ కనువిప్పు చేశారని,లేనిపోని చెప్పుకుంటూ మా నాయకునిపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని మా నాయకుడు చేసిన మంచి పనికి చూసి అందరూ అక్రమంగా ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయితే మున్సిపల్ కమిషనర్ కు కలిసి రిజెక్ట్ చేయించుకోవాలని 13వ వార్డు ప్రజలు తెలిపారు.

## బస్తీ దవాఖానను ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,ఏప్రిల్ 21 (సూర్యరేఖ)**నాచారం ఎర్రగుంట సిడిఎస్ భవనంలోని బస్తీ దవఖానాను సోమవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ అక్కడే ఉన్న పేషంట్లతో మాట్లాడి బస్తీ దవఖాన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.గత కొద్ది రోజులుగా డాక్టర్లు రావడంలేదని,కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే ఉంటుందని తెలియడంతో ఇదే విషయమై ఉప్పల్ హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ బోగాతో మాట్లాడడం జరిగింది.తొందరలోనే డాక్టర్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,మేకల ముత్యంరెడ్డి, టేకులపల్లి రామచందర్,మంగోల్ శివకుమార్, యాదగిరి,మల్లికార్జున గౌడ్ యూసుఫ్, ఈశ్వర్, శ్రీనివాస్ నరసింహ భానుబాలరాజు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి





**తెలంగాణ ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్ డిమాండ్**

**ఉప్పల్,ఏప్రిల్ 21 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్లో సమావేశం జరిగింది. సమావేశానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఉద్యమకారునికి అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 గజాలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సంవత్సరం గడిచిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమరపరచలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటకు ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు అందజేసి తగిన గుర్తింపు కావాలని కోరారు.ఆనాడు సబ్బండ కులాలు తెలంగాణ కోసం ఉద్యమించాయని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం వారి ప్రాణ త్యాగాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్ర సాధించారని మేధావులు ,కవులు,విద్యార్థులు కుల సంఘాలు సకలజనుల త్యాగ ప్రతిరూపమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారుల వారి ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా వచ్చిన రాష్ట్రంలో వారికి రావలసిన గుర్తింపుని,గౌరవాన్ని వచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని నేర్ధం భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హనుమంత రావు,మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్ 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ కారులు మహిళలు,విద్యార్థులు సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై తప్పుడు ప్రచారం

**పేద ముస్లింల కోసమే వక్ఫ్ సవరణ బిల్లు..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణపై కాంగ్రెస్,ఎంఐఎం పార్టీలు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డును ప్రక్షాళన చేయాలని,వక్ఫ్ ఆస్తులు పేద ముస్లింలకు దక్కాలనే ఉద్దేశంతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తే దానిపై కాంగ్రెస్ ఎంఐఎంలు ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ స్వలాభం కోసం బిల్లుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇన్ని రోజులు వక్ఫ్ ఆస్తుల పేరుతో కొన్ని సంపన్న ముస్లిం పెద్దలు అవినీతికి పాల్పడి ఆస్తులను దోచుకున్నారన్నారు.మోదీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులు ముస్లింలలో పేదలకు వెనుకబడిన ముస్లింలకు చెందాలనే ఉద్దేశంతో ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదం పొందేందుకు కృషి చేశారని తెలిపారు.ముస్లింలు ఎవరు కూడా వక్ఫ్ పై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని,వక్ఫ్ ఆస్తులు అందరికీ అందుబాటులో ఉండేలా మోదీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ముస్లింల వెనుకబాటుతనానికి కాంగ్రెస్ పార్టీ కారణమై వక్ఫ్ సవరణ బిల్లుకు అడ్డు తగిలిందన్నారు.1995, 2013లో వక్ఫ్ చట్టంలో తీసుకువచ్చిన సవరణలతో అపరిమిత అధికారాలు వక్ఫ్ బోర్డుకు లభించాయి. ఇది ముస్లింలకు కాక కొంతమంది రాజకీయ నాయకులకు మత పెద్దలకు లాభం కలిగించిందని విమ ర్శించారు. 2014 ఎన్నికల్లో ముస్లింల ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని వక్రీకరించి ఉపయోగించుకుని వక్ఫ్ బోర్డు ద్వారా సమాజాన్ని మతపరంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు.మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకు వచ్చి, జవాబు దారీతనంగా ఉండేలా పారదర్శకంగా ఆస్తుల నిర్వహణ జరిగేలా చట్టాన్ని తీసుకువచ్చింది.కాంగ్రెస్ దీనిని మతపరమైన అంశంగా మలచి ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఈ చట్టం ఏ మతానికి వ్యతిరేకం కాదని,ప్రజా ప్రయోజనాలను కాపాడే,వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో సమర్థతను తీసుకువచ్చే చట్టమని తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ,కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు వక్ఫ్ సవరణ చట్టం ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. ఓవైసీ,కాంగ్రెస్ నాయకులు ధైర్యముంటే..గత 75 సంవత్సరాలుగా వక్ఫ్ బోర్డుతో ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# హబ్సిగూడ డివిజన్ లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్,అభియాన్ ర్యాలీ

**ఉప్పల్,ఏప్రిల్ 21 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ సాయి రామ్ స్కూల్, నవ్రంగూడ శ్రీనివాసపురం కాలనీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం సోమవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ కో-ఆర్డినేటర్ పసునూరి ప్రకాశ్ రెడ్డి ఇంచార్జి గా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హబ్సిగూడా డివిజన్ సాయిరాం స్కూల్ నవ్రంగూడ శ్రీనివాసపురం కాలనీలలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ సుధాకర్ రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి మురళీకృష్ణ ముదిరాజ్,శ్రీనివాస్ చారీ భాను మల్లు నాయక్, రాజు నాయక్,రాజు అన,వాసు నాయక్ సంపత్ సురేష్ రఘు సీదులు జంగీర్ శ్రీధర్ మట్ట అంజయ్య సోమయ్య రవికుమార్ సబ్బీర్ ముస్తఫా చింతల లక్ష్మినారాయణ లక్ష్మి అనిత శివకాంత్ శిరీష భాస్కర్ రాజేష్ చోట నర్సింగ్ రావు నగేష్ తదితరులు పాల్గొన్నారు.







## రాజీవ్ యువ వికాసం పథకం సర్వే చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ మహేష్,ఆర్ పి.అరుణ



**బెల్లంపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని 33 వార్డులో రాజీవ్ యువ వికాసం పథకంలో ఆన్లైన్ చేసుకున్న లబ్ధిదారులను ఇంటింటికి వెళ్లి స్పెషల్ ఆఫీసర్ మహేష్,ఆర్ పి అరుణ,లు సర్వే చేశారు. లబ్ధిదారులు తమకు సంబంధించిన పత్రాలను అన్ని తమ దగ్గర జిరాక్స్ తీసుకొని, ఉండాలని,ప్రతి ఒక్కరికి,ఈ పథకం ద్వారా న్యాయం చేకూర్చాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం సర్వే చేస్తున్నారని ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్,ఆర్పి అరుణ,లు తెలిపారు.

## నిజాంపేట ఎస్ఐని సన్మానించిన నాయకులు




**నిజాంపేట,ఏప్రిల్21(సూర్యరేఖ)** మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి రాజేష్,ను నార్లపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. గ్రామాలలో జూదం ఆడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బోయిని చంద్రం,లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**నిజాంపేట,ఏప్రిల్,21(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,కాకి రాజయ్య,సంగెపు నారాయణ,రాగుల బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 76 వ సారి రక్త దానం



**కామారెడ్డి,ఏప్రిల్21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 76 వ సారి రక్తదానం చేశారు.సదాశివ నగర్ మండలం మల్లు పేట గ్రామానికి చెందిన బలవ్వకు రక్తం అవసరం ఉందని డాక్టర్లు చెప్పారు.దీంతో డాక్టర్ బాలు ముందుకు వచ్చి రక్త దానం చేసి పలురికి ఆదర్శంగా నిలిచారు.ప్రతి రోజు పేద ప్రజలు కోసం ప్రత్యేక రక్తదాన శిబిరాలు నిర్వహించడానికి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలును పలువురు రాజకీయ పార్టీల నాయకులు అభినందించారు.

# బస్తీ ప్రజల సహకారంతో మురికి కాలువల పూడికలు తీపిచ్చిన మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్






**బెల్లంపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** హనుమాన్ బస్తీ 33 వ వార్డులో రాబోయే వర్ష కాలం దృష్టిలో పెట్టుకొని దోమలు,ఈగలతో అంటూ వ్యాధులు విష జ్వరాలు ప్రజలకు ప్రబలకుండా ఉండడానికి మున్సిపల్ కార్మికులు ప్రైవేటు కార్మికులతో పూడిక మట్టిని తీయించారు. 8 ట్రాక్టర్ల మురికి కాలువల పూడిక మట్టిని తీసి బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సహకారంతో డంపింగ్ యార్డ్ కు సమస్యలపై మాట్లాడి స్థానిక ప్రజల సహకారాలతో ప్రతి ఇంటికి కొంత నగదు జమ చేసి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నం సత్యనారాయణ,ముత్తే వెంకటరాజాం కుంభం ఓదెలు,దుర్శెట్టి రవీందర్, దర్శనాల రామ్ చందర్ మడుపు శివానందచారి బొల్ల నరేష్ తాండూరి సతీష్,ఎర్రోజు రాజేష్ సింహరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ 'భూ భారతి' చట్టంతో న్యాయం






**భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం "భూ భారతి"..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టేక్మాల్:ఏప్రిల్ 21(సూర్యరేఖ)** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం "భూ భారతి" చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలాల్లో రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డిఓ రమాదేవి,తాహసిల్దార్ తులసీరామ్,ఎంపీడీవో విల్, సంబంధిత,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు,వివాదాలను తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు.సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని,అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ - 4(4) ప్రకారం..ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా తప్పుగా ఉన్నా,రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ,లేదంటే సర్వే నంబర్ మారిపోయినా అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే,ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని భూముల సర్వే మ్యాపు,సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని,నిషేధిత భూములు,కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు,తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో,భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత అధికారులు, సిబ్బంది,అధిక సంఖ్యలో రైతులు,రైతు సంఘాల నాయకులు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్





**శివంపేట,ఏప్రిల్ 21 (సూర్యారేఖ)** శివంపేట మండలంలోని అల్లిపూర్,పిల్లుట్ల, లింగోజిగూడ రత్నాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,డైరెక్టర్ అంజిరెడ్డి,డైరెక్టర్ పెంటా గౌడ్,డైరెక్టర్ బల్వంత్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు బండారి గం గాధర్,పూల్ సింగ్ నాయక్,రాఘవరెడ్డి, శంకర్ అల్లిపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్,చిన్న కృష్ణ గోపాల్, ఆంజనేయులు మల్లే ష్,ప్రవీణ్ ముదిరాజ్ దుర్గా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, గ్రామాల రైతులు సివిఆర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలి..

**అధికారిని కలిసి విన్నవించిన నాయకులు**



**మణికొండ,ఏప్రిల్21(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్స్ వద్ద ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్థానికంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఎర్తింగ్ సరిగా లేకపోవడంతో పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజానికానికి చిన్న పాటి కరెంట్ షాక్ లు తగులుతున్నాయన్నారు. ఈ మధ్య కాలంలోని వర్షం వల్ల షాక్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు అధికారి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అధికారిని కలసిన వారిలో భాను చందర్,కోడిచెర్ల దేవేందర్ ముత్తంగి లక్ష్మయ్య,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,బుద్దోలు బాబు బిట్లుగా రాజు,సుమనళిని,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**మందమర్రి,ఏప్రిల్21(సూర్య రేఖ)** మందమర్రి పట్టణం మార్కెట్ ఏరియాలోని సింగరేణి మైదానం ఎదురుగా ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు రోడ్డు పక్కన కార్మికులు,సామాన్య ప్రజలకు దాహాన్ని తీర్చుకోవాలనేది సంస్థ లక్ష్యమని,ఇదే సామాజిక బాధ్యత అని ఆయన తెలిపారు. ఒక లక్ష్యం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండడమే ఆదరించు సేవా సమితి ప్రథమ లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సామాజిక బాధ్యతగా గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో వరదరాబర్ట్,సీపతిరమేష్,తోగరి జూప్స,వి. రమేష్,జీ జాన్ గోమాస వెంకటేష్,మాధను చిన్నప్ప,గొర్లపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్వోకేషన్ డే వేడుకలు







**మందమర్రి, ఏప్రిల్21(సూర్య రేఖ)** పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం (కాన్వోకేషన్ డే) కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి మండల విద్యాధికారి దత్తుమూర్తి,పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ హాజరై ఉత్తీర్ణత సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన జ్ఞాన నిర్మాణం కోసం పరితపించే ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని సాదిస్తున్నారని వినూత్నరీతుల్లో విద్యాబోధన చేస్తూ,శాస్త్రీయ పద్ధతుల్లో ప్రత్యక్ష బోధనా పద్ధతుల ద్వారా మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఫిల్టర్ బెడ్ పాఠశాలలో చేసి విద్యను అభ్యసిస్తున్నారని ఉపాద్యాయుల సేవలను వారు అభినందించారు. పాఠశాల ప్రత్యేకతలు అడ్మిషన్ ల ప్రారంభం ప్రత్యేకతలు తెలియజేసే కరపత్రాలను విడుదల చేయటం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల విద్యార్థులకి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరిగింది. తల్లితండ్రులు పెద్దఎత్తున హాజరై ఆద్యంతం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి,విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి,ఉపాద్యాయులు సముద్రాల ఉమా దేవి,భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి,చింతకింది లలిత, గుడివెనుక రవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దూలం అంజలి,పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధ్యానవదలు..

షబ్బీర్ అలీ.



**కామారెడ్డి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** ప్రాణహిత చేవెళ్ల కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్యాకేజీ 22 కోట్ల నిధులు కేటాయించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ధన్యవాదాలు తెలిపారు.నిజామాబాద్ పట్టణంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన రైతు మహోత్సవ సభ,రైతు అవగాహన కార్యక్రమంలో షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక రైతుబంధు మాత్రమే ఇచ్చి యంత్రాలు పనిముట్లపై సబ్సిడీ అన్ని నిలిపివేసి రైతులకు మాయా చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాతో పాటు రుణమాఫీ సబ్సిడీపై యంత్రాలు,విత్తనాలు సన్న వడ్లపై రూ.500 బోనస్,రైతు పండించిన పంటకు కొనుకోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం లోపు వారి అకౌంట్లో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చిందన్నారు.ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని అన్నారు.కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేశారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి తన సాహసోపేత నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఆరు గ్యారంటీలతో పాటు సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వెల్లడించారు.కెసిఆర్ తన కుటుంబ అభివృద్ధి కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం,తాగు సాగునీటి ఇబ్బందులేకుండా చూస్తున్నారన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ఫేక్ వీడియోలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,పోచారం శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ,వినయ్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి,రాకేష్ రెడ్డి,కేశవ వేణు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,కాంగ్రెస్ నాయకులు,రైతులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి





జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** మహాత్మా గాంధీ,అంబేద్కర్ ను గౌరవించుకోవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ను జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్మాత్మీకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో లక్ష్మీగూడ వాంబే కాలనీ చౌరస్తాలో ముఖ్య అతిథి గా ఆయన పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాంబే కాలనీ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యగాన్ని అవమానిస్తున్నారన్నారు. వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ,అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త



అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్ డివిజన్ ప్రెసిడెంట్ ఎన్.ధనంజయ్ పార్టీ నాయకులు సుధాకర్ మధుకర్,జీవన్ గౌడ్ బొల్లా వెంకటేష్ దత్తు జైపాల్,గోపి,శ్రీనివాస్ చారి సాయి భాష శ్రీనివాస్,శేఖర్,ఓం ప్రకాష్ నాని కెఎస్ రెడ్డి,సతీష్ కిషోర్ కిరణ్,ఉస్మాన్,భరత్,బాల నారాయణ విజయ్ శరణమ్మ లావణ్య రాధారెడ్డి లక్ష్మారెడ్డి అనిల అనిల్ ముదిరాజ్ జగదీష్ రవీందర్ ముదిరాజ్ రాజిరెడ్డి నిరంజన్ సునీల్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ తో కాంగ్రెస్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్

**బండ్లగూడ,ఏప్రిల్21(సూర్యరేఖ)**జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ సమావేశంతో కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను వివరించాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ లో నిర్వహించిన జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హిమాయత్ సాగర్ నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను వివరించారు.స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని



నిర్వీర్యం చేస్తూ,అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించారు.బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్కరి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో జూమ్ కాన్ఫరెన్స్

సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,ఏప్రిల్21(సూర్య రేఖ)** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.సోమవారం ప్రత్యేక జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకంలో యువతకు ఉపాధి కల్పనకు జిల్లాలో ఈ పథకం క్రింద 44630 దరఖాస్తులు రావడం జరిగిందని,జిల్లాకు 13,450 లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని తెలిపారు.మండలాల వారీగా బ్యాంకు బ్రాంచిల వారీగా లక్ష్యాలను నిర్ణయించి ఆయా బ్యాంకులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి,జిల్లా స్థాయి కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు.మండల స్థాయి బ్యాంకర్ల ఆయా దరఖాస్తులను పరిశీలించి వెరిఫికేషన్ చేయాలని తెలిపారు.రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలు నిర్దేశించడం త్వరితగతిన నిర్వహించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు.అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ మాట్లాడుతూ..రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వ సబ్సిడీలతో బ్యాంకుల రుణాలతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సమావేశంలో ఎల్డిఎం రవికాంత్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వాఖ్యలు చేసినా,పోస్ట్ లు పెట్టినా చట్టరీత్యా కఠిన చర్యలు

మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్




**మెదక్,ఏప్రిల్21(సూర్య రేఖ)**శాంతి భద్రతల దృష్ట్యా మెదక్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని,రెండు వర్గాలు గాని గ్రూప్ ల మధ్య గాని,కుల,మతాల మధ్య గాని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా,విద్వేషాలు రెచ్చగొట్టే వాఖ్యలు చేసినా,సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన,ఫార్వర్డ్ మెసేజ్ లు చేసిన ఉపేక్షించేది లేదని మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు.అలాంటి వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మందమర్రి,ఏప్రిల్21(సూర్య రేఖ)** పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలోని మారుతినగర్ లో రూ.5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి సదానందం మాట్లాడుతూ..చెన్నూర్ ఎమ్మెల్యే స్వామి ఆశీస్సులతో ఈ రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఒక మంచి నాయకుడు నియోజవర్గానికి దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టంగా భావించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాముల నిర్మాణానికి కృషి చేస్తాం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కామారెడ్డి,ఏప్రిల్21(సూర్య రేఖ)**చెక్ డ్యాముల నిర్మాణానికి కృషి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన రైతు మహోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టులలో పూడికతీత పనుల కోసం ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని పూడిక తొలగింపు ద్వారా లక్షల ఎకరాల ఆదనపు ఆయన ఆయకట్టుకు నీటి వసతి సమకూరుస్తామని ప్రకటించారు. కాళేశ్వరం 20,21,22 ప్యాకేజీల ద్వారా పెండింగ్ పనులతో పాటు గుప్తా ఎత్తిపోతల పథకం మిగులు పనుల పూర్తికి అవసరమైన నిధులను కేటాయించి పనులను పూర్తి చేయిస్తామని ఆయన అన్నారు. వృద్ధి చెందేల అవసరమైన చోట విడివిడిగా చెక్ డ్యాములు నిర్మించేలా చూస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భారాస ప్రభుత్వం ఏమి చేయలేదని అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ అనాలోచిత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని ఉమ్మడి జిల్లాల్లో ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీల పనులను కూడా పూర్తి చేయలేకపోయారని మంత్రి దుయ్యబట్టారు.తమ ప్రభుత్వం వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీటిని కూడా వినియోగించకుండానే రాష్ట్రంలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా దేశంలోనే అత్యధికంగా వరి పంటను పండించి సరికొత్త రికార్డును సృష్టించామని తెలిపారు.గత ఖరీఫ్ రబీ సీజన్లను కలుపుకొని 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట తెలంగాణలో ఉత్పత్తి అయిందని దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో ఇంత పెద్ద ఎత్తున వరి సాగు కాలేదని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వపరంగా కొనుగోలు చేస్తూ వారికి పూర్తిస్థాయి మద్దతు ధర అందిస్తున్నామని సన్నవడ్లకు అదనంగా క్వింటాలకు 500 చొప్పున ఓనర్స్ చెల్లిస్తున్నామని గుర్తు చేశారు.పంట విక్రయించిన రెండు రోజులలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,డాక్టర్ భూపతిరెడ్డి,భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే దాన్పాల్,సూర్యనారాయణ గుప్తా భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లుపేట గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్





**టేక్మాల్,ఏప్రిల్21(సూర్య రేఖ)** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియ తిరిగి వైద్య సేవలు,వసతులు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వైద్యపరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకు ముందు వైద్య సేవలు పొందడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు.సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పని చేస్తుందని,రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం,మౌలిక వసతులు కల్పించడం పట్లణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,గణనీయమైన వైద్య సేవలు,వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు.మొత్తం రాష్ట్రంలోనే సంచలనం సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖ కృషి ఎంతో ఉన్నదని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మన జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్,డిప్యూటీ డిఎం హెచ్ఓలు సృజన అనిలా,హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలను అడ్డుకుంటే అధికారులపై ఆరోపణలా..?

**అటవీ శాఖ అధికారుల పనితీరును మెచ్చుకుంటున్న స్థానిక ప్రజలు**
**అధికారుల దాడులతో అక్రమ సిమెంట్,ఇటుక బట్టీల మూసివేత**
**నిజాయితీగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడి**
**ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ధైర్యంతో ముందుకు సాగుతున్న అటవీశాఖ అధికారులు**
**నిజాయితీ గల అధికారులపై నిందలు వేస్తున్న ఇసుక దొంగలు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్21(సూర్యరేఖ) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో అటవీ శాఖకు సంబంధించి మూడు అటవీ చెక్పోస్టులు ఏర్పాటు చేశారు.ఒకటి ఇంధన్ పెల్లి,కలమడుగు,తపాలాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చెక్పోస్టులతో అటవీ సంపదలను అక్రమార్కుల పాలు కాకుండా ఉండడానికి 24 గంటలు గట్టిగా ఏర్పాటు చేసి అక్రమ కలప రవాణా,అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్నారు.జన్నారం తాళ్లపెట్ రేంజ్ కు ఒక లేడీ రేంజ్ అధికారినీ ఇంధన్ పెల్లి క్షేత్ర కార్యాలయానికి ఒక రేంజ్ అధికారిని నియమించడంతో వీరిరువురు అక్రమ కలప రవాణా,ఇసుక రవాణాను అడ్డుకొని అటవీ సంపదను కాపాడడంలో ముందంజలో ఉన్నారనడంలో సందేహం లేదు.వీరి రాకతో అక్రమ సిమెంటు,ఇటుక బట్టీలు,అక్రమ కలప రవాణా 90 శాతం అడ్డుకట్టవేయగలిగారు.స్థానిక ప్రజలు మాత్రం ఇలాంటి అధికారులు ఉంటే అటవీ సంపద ఇంకా ఎంతో బాగుండేదని గతంలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమార్కులను అడ్డుకోలేకపోవడంతో అక్రమార్కుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగించారు.ఇప్పుడు వీరి నిఘా గట్టిగా ఉండడంతో కొంతమంది ఇసుక దొంగలు,అక్రమ కలప దొంగలు జీర్ణించుకోలేక అధికారులను బదిలీ చేయించడానికి స్థానిక ఎమ్మెల్యేల వద్ద క్యూలు కడుతూ అధికారులపై లేనిపోని నిందలు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.చిన్న గల్లీ లీడర్లు స్థానిక నియోజకవర్గ రాజకీయ నాయకులతో మంతనాలు జరుపుతూ అధికారులపై నిందలు వేసిన అధికారులు మాత్రం తమ కర్తవ్యాన్ని ధైర్యంతో ముందుకు వెళ్తున్నారు.స్థానికులు సైతం ఇలాంటి అధికారులు ఉండాలని అప్పుడే అటవీ సంపద రక్షించుకోగలమని కోరుకుంటున్నారు.అధికారులు మాత్రం ఎవరిని డబ్బులు ఆశించడం లేదని,తమ కర్తవ్యాన్ని తాము చేసుకుంటూ ముందుకు వెళ్తామని చెప్పుకొస్తున్నారు.అటవీశాఖ ఉన్నతాధికారులు గ్రామాలలో అక్రమాలకు పాల్పడుతున్నఅక్రమార్కుల మాటలు నమ్మి ఇలాంటి అధికారులపై ఒత్తిడి తేవద్దని స్థానిక ప్రజలు కోరుతున్నారు.కర్తవ్యాన్ని తాము చేసుకుంటూ పోతే తమపై ఈ గల్లీ లీడర్ల ఆరోపణలు ఏంది ఇప్పటినుండి ఎంతటి వారైనా అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారి కారం శ్రీనివాస్ తెలిపారు.

## బైపాస్ రోడ్డు భూ బాధితుల నిరసన, ఆందోళన


**తమ భూములు ఇవ్వమని రోడ్ ఎక్కిన భూ బాధితులు..**



**రామాయంపేట,ఏప్రిల్21(సూర్య రేఖ)** రామాయంపేట బైపాస్ రోడ్డు భూ బాధితులు సోమవారం సర్వే చేయడానికి వచ్చిన అధికారులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.తమ భూములను ఇవ్వమని రోడ్డుపైన ఆందోళన వ్యక్తం చేశారు.అయినప్పటికీ అధికారులు సర్వే చేయడం జరిగింది.ఈ విషయంలో మీద ఆర్డీవో రమాదేవి రైతులకు నేషనల్ హైవే అథారిటీతో పాటు హైకోర్టులో ఈ సమస్య ఉందని కోర్టు ఆదేశాల మేరకు తాము ఏమి చేయలేమని బాధితులకు తెలిపారు.ఈ సందర్భంగా దోమకొండ యాదగిరి,దోమకొండ రాములు,ఎర్రం నాగరాజులు మాట్లాడుతూ..భూముల విషయంలో ఇప్పటివరకు పదిసార్లు తహశీల్దార్ ఎమ్మెల్యే,కలెక్టర్,ఎంపీ రఘునందన్ రావుకు మెమోరండం సమర్పించిన తమ భూముల విషయంలో పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిస్సాయక స్థితిలో ఉన్న రైతులను తోసి వేసి జబర్దస్తీగా అధికారులు సర్వే మొదలుపెట్టినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేపడుతున్న సర్వేను అడ్డుకుంటే కేసులు పెడతామని అధికారులు బెదిరించడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో హైకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ అధికారులు సర్వే చేయడం ఎంత వరకు సమంజసం అని రైతుల ప్రశ్నిస్తున్నారు.

## ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహం**



**రామాయంపేట,ఏప్రిల్21(సూర్య రేఖ)**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూప్ లలో అనుచిత కామెంట్లు పెట్టిన ఇకపై సహించబోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పార్టీ నాయకుడు యాదగిరి,గజవాడ నాగరాజు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ మధ్యకాలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలతో పాటు మరికొందరు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలపై ఫేస్బుక్,వాట్సాప్ లతో పాటు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు,పోస్టులు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో సైతం తాము ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఇష్టం వచ్చినట్లు కామెంట్లు చేసిన పోస్టులు పెట్టిన ఇకపై సహించబోమని స్పష్టం చేశారు.గతంలో తమపై కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సహించామని అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పట్ల ఇష్టం వచ్చినట్లు కామెంట్లు చేస్తే చట్టపరంగా ముందుకెళ్తామని తెలిపారు.ఈ విషయంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఎస్పీకి చేయడం సమంజసం కాదని అన్నారు.ముందుగా వారి పార్టీలో క్రమశిక్షణ ఉందా లేదా తెలుసుకొని ముందుకెళ్లాలని తెలిపారు.ఒక పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారి పట్ల ఇలాంటి పోస్టులు పెట్టడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చింతల యాదగిరి,దాకి స్వామి,బోర్ర అనిల్ కుమార్,మేఘమా గారి శంకరయ్య,గుడాల లింగం చిలుక స్వామి బొట్ల బాబు,అల్లాడి వెంకట్,దేమే యాదగిరి సుందర్ సింగ్,చింతల స్వామి,సుంకోజు దామోదర్,చిలుక గంగాధర్, జయరాజ్, ఇసుక ప్రకాష్,కుమార్ సాగర్,దండు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్ కరికి విజయలక్ష్మి..



**రామాయంపేట,ఏప్రిల్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ కరికి విజయలక్ష్మి సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కరికి విజయలక్ష్మి,డైరెక్టర్లు మామిడి సిద్ధరాములు,నందు మైపాల్ రెడ్డి,గడ్డం సురేష్,కొలుగూరి రాములు రామచంద్ర రెడ్డి,పెండ్యాల శ్రీనివాస్,కమ్మరి హరికిషన్,మంద నర్సింలు మాజీ ఎంపీపీ నర్సంపేట,బిక్షపతి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, దోమ ఇమ్మానియేల్ సీఈఓ మల్లారెడ్డి,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన ముగ్గురి అరెస్టు పోలీసులు





**బెల్లంపల్లి,ఏప్రిల్ 21 (సూర్యరేఖ)** భీమిని మండలం మల్లిడికి చెందిన పెద్దపల్లి ప్రశాంత్ పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను సోమవారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. భూతగాదాల విషయంలో పెద్దపల్లి నగేశ్,పెద్దపల్లి గణేశ్ పెద్దపల్లి సురేశ్,ప్రశాంత్ గొడవపడి కట్టెలతో దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు వారిని అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు మానుకోని,అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**శివంపేట,ఏప్రిల్21(సూర్య రేఖ) :** శివంపేట మండల బిఆర్ఎస్ నాయకులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తాపై కొందరు కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని,వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పది సంవత్సరాలకు ముందు మండల కేంద్రమైన శివంపేట ఏవిధంగా ఉండేదో కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాల న్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వీధి వీధినా సిసి రోడ్ల నిర్మాణం,ప్రధాన రోడ్డుపై బటర్ ఫ్లైలైట్లు,ఆరు వాటర్ ట్యాంకులు మండల వ్యాప్తంగా 56 బోరు తవ్వకం తవ్వకం చిన్నపిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రన్ పార్కునిర్మాణం కరోనా సమయంలో ఇంటింటికి వైద్య పరీక్షలు,మాస్కుల పంపిణీ,ఎంతోమంది అభాగ్య కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ, మహేశ్ గుప్తా ప్రతి దినం మండలంలో ఏదో ఒక గ్రామంలో పర్య టించి,చనిపోయిన బాధిత కుటుంబాలను పరామ ర్శించి,ఆ కుటుంబాలకు చేదోడు వాదోడుగా వుంటూ,ఆ కుటుంబాలకు రూ.5 వేలు,రూ.10 వేల చొప్పున వారి పరిస్థితిని బట్టి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా మోడల్ మార్కెట్ యార్డును నిర్మించి ఎంతోమంది వ్యవసాయ కుటుంబాలకు,చిరు వ్యాపారాలకు కూరగాయలు విక్రయించుకొని జీవనం పొందుతున్నాయన్నారు. అదేవిధంగా హాస్పిటల్ ప్రహరీ అలాగే ఉన్నదని,క్వార్టర్స్ ఉన్న



స్థలంలోనే మార్కెట్ యార్డ్ నిర్మించామన్నారు.మీ హయాంలోనే ప్రభుత్వ ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం స్థలంలో నిర్మించిన గెస్ట్ హౌస్ ఎవరికి ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ నాయకులు హేద్దేవా చేశారు. ప్రోటోకాల్ వివాదంలోకి ఎమ్మెల్యేను లాగాలని చూస్తే ఊరుకునేది లేదని రమణ గౌడ్ హెచ్చరించారు.మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తన సొంత డబ్బులతో ఇవన్నీ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తుంటే, చూస్తూ ఓర్వదాలని వారు ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు దుయ్యబట్టారు. చేతనైతే తాము 10 వేలు ఇచ్చే దగ్గర మీరు 20 వేలు ఇవ్వాలి కానీ,బీద కుటుంబాలకు,ఆపదలో ఉన్న కుటుంబాలకు పైసలు పంచుతున్నాడని ఆరోపించడం అవివేకమని చాతనైతే మీరు కూడా డబ్బులు పంచాలి లేదా మూసుకొని కూర్చోవాలి అంతేతప్ప చిల్లర ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు.16 నెలల కాంగ్రెస్ శివంపేట గ్రామంలో కనీసం రూ.లక్ష రూపాయల అభివృద్ధి పని జరిగిందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరినీ సొంత పార్టీ నేతలు తప్పు పడుతున్నారని వారు గుర్తు చేశారు.ఈ సమావేశం లో నాయకులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య,మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ బాసంపల్లి రాములు,వంజరి కొండల్,దొడ్లే అశోక్ పంబాల సంతోష్,కుంట రాజు,ముదగల రాజు,త్రినేష్ గౌడ్, వజ్జ హరిప్రసాద్,వజ్జ శ్యామ్,గోమారం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవం టీఆర్ఎస్‌కా, బీఆర్ఎస్‌కా?

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ రజతోత్సవ వేళ ఆ పార్టీపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. రజతోత్సవానికి గులాబి దళం హడావిడి చేస్తుంది కానీ, కార్యకర్తల్లో పెద్దగా స్పందన లేదని, కనీసం స్థానిక నేతలు కూడా ఆ సభ విషయంలో ఉత్సాహంగా లేరని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అసలు పార్టీ పెట్టినప్పుడు ఉన్నవాళ్లెవరూ ఇప్పుడు కేసీఆర్ వెంట లేరు కదా అని లాజిక్ తీస్తున్నారు. మధ్యలో వచ్చినవాళ్లు, అవకాశవాదులతో ఉన్న ఆ పార్టీకి అసలు రజతోత్సవాలు ఎందుకంటూ వెటకారం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో పార్టీ పెట్టి, భారత రాష్ట్ర సమితి అనే పార్టీకి రజతోత్సవాలు ఎలా చేస్తారంటూ సూటిగా ప్రశ్నించారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఆ పార్టీ తెలంగాణ గొంతుక కాదని, గొంతు కోసిన పార్టీ అని ధ్వజమెత్తారు. కేసీఆర్ అర్జెంట్‌గా సీఎం ఎందుకు కావాలో కేటీఆర్ వివరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ను వద్దని ప్రజలు ఇంటికి పంపించారని.. ఎన్నికల వరకు ఆగలేని కేటీఆర్ అర్జంట్ గా అధికారం కావాలని కోరుకోవడం హాస్యాస్పదం అని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలా? అని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం రోజున ఉన్న కీలక నేతలు ఇప్పుడు కేసీఆర్ వెంట ఎందుకు లేరని ప్రశ్నించారు ఎంపీ చామల. ఆ విషయాన్ని ఓసారి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేటీఆర్, కవిత అమెరికాలో ఉన్నారని.. ఇప్పుడు పార్టీలో కేసీఆర్ కుటుంబ సభ్యులు మినహా ఎవరు మిగిలారని ప్రశ్నించారు. తుపాకీ రాముడు, రబ్బర్ చెప్పుల హరీష్, లిక్కర్ కవిత, హ్యాపీ రావు తప్ప బీఆర్ఎస్ లో ఎవరున్నారని కౌంటర్లిచ్చారు. తెలంగాణ కోసం పార్టీలో చేరినవారెవరూ ఇప్పుడు అక్కడ లేరని, కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులే ఉన్నారని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడినవాళ్లు.. అసలు విషయం తెలుసుకుని కేసీఆర్ కి దూరం జరిగారన్నారు. ఒకరకంగా వారందర్నీ కేసీఆరే బయటకు పంపించారని చెప్పారు. దళితుడిని తెలంగాణకు తొలి సీఎంని చేస్తానని కేసీఆర్ మోసం చేశారని, మూడు ఎకరాలు భూమి ఇస్తానని మోసం చేశారని, కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయల సొమ్ము దోచుకున్నారని.. అలాంటి వ్యక్తిని తిరిగి సీఎం ఎందుకు చేయాలన్నారు ఎంపీ చామల. కేసీఆర్ మంచి అడ్మినిస్ట్రేటర్ అయితే తెలంగాణ అప్పుల పాలెందుకైందని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.కాంగ్రెస్ చేసిన కులగణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని, రజతోత్సవ సభలో ఆ పార్టీకి బీసీ నాయకుడిని అధ్యక్షుడిగా ప్రకటిస్తారని తమకు సమాచారం ఉందని, అదే నిజమైతే తాము ఆ పరిణామాన్ని ఆహ్వానిస్తామని చెప్పారు ఎంపీ చామల. 9 ఏళ్లపాటు తెలంగాణ ప్రజల్ని దోచుకున్నందుకు, అభివృద్ధి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.




## పిట్టల వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం బాలమణి...



**రామాయంపేట,ఏప్రిల్21(సూర్య రేఖ)** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామానికి సంబంధించిన పిట్టల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు బాలమణి సోమవారం మండల తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆర్ వెంకటాపూర్ గ్రామ శివారులో ఉన్న పిట్టల వారి 16 కుటుంబాలు పెద్ద అడవిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారని తెలిపారు.వారి పిల్లలు స్కూల్ కు రావాలన్నట్లే గర్భవతిగా ఉన్న మహిళలకు వారికి ఎలాంటి సౌకర్యం లేకుండా నివసిస్తున్నారని పేర్కొన్నారు.అడవిలో పందులు,పులులు,పురుగులు,పాములు ఇలాంటి వాటి కూడా ఎదుర్కొని వారికి ఎక్కడ బతుకుదెరువు లేక మరి అక్కడ అడవిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉండి వ్యాపారం చేసుకొని వాళు చాలా కష్టంగా వర్షాలు పడ్డ ఇబ్బంది పడుకుంటూ తరతరాలుగా నివసిస్తున్నారని తెలిపారు.ఎంతోమంది గ్రామ సర్పంచులు ఎన్నికల ముందు వచ్చినప్పుడు ఎమ్మెల్యేల ఎన్నికల వచ్చినప్పుడు మీకెందుకు మేము చేస్తామని చెప్పి హామీలు తరతరాల నుంచి ఇచ్చుకుంటూ వచ్చారే తప్ప వాళ్ళు ఎన్నికలు అయిపోయిన తర్వాత వాళ్ళని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇప్పటికీ చాలా కుటుంబాలు కూడా అక్కడ భయంతోనే నివసించుకుంటూ వాళ్ళు జీవనము గడుపుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పట్టించుకోని అక్కడ వెంకటాపూర్ షుగర్ ఫ్యాక్టరీ దగ్గర ప్రభుత్వ స్థలము ఉంది.కాబట్టి వాళ్ళకి అక్కడ స్థలం చూపెట్టి వారికి అక్కడే ఇల్లు కట్టివ్వాలి వారిని ఆదుకోని వారికి న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.ఆమె వెంట కవిత రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో భజన బృందానికి భజన సామాగ్రి అందజేత...



**శివ్వంపేట,ఏప్రిల్21(సూర్య రేఖ) :** శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురుపీఠంలో రాష్ట్ర ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ సోమవారం గురుపీఠం బాలలయంలో దేవతామూర్తులను దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ..శ్రీ గురు పీఠంలో సాయిబాబా, దత్తాత్రేయ దేవాలయాల ను కోట్లాది రూపాయల తన సొంత డబ్బులు వెచ్చించి నిర్మిస్తున్నామ న్నారు.ఈ దేవాలయాల్లో ప్రతిష్టించే సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఐదుగురు గురువుల విగ్రహాలు రెండు రోజుల్లో గూడూరు గ్రామానికి రానున్నాయనీ చెప్పారు.ఈ విగ్రహాలను గురువారం శివంపేట,గూడూరు గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివకుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.అనంతరం శ్రీ గురు పీఠంకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు.శ్రీ గురు పీఠం దేవాలయాల్లో ఈ విగ్రహాలను మే నెలలో ప్రతిష్టించే అవకాశం ఉందన్నారు.భజన బృందానికి భజన సామాగ్రి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు రాజం బిక్షపతి యాదవ్,నోముల హనుమంతు గుప్తా,జంగం వెంకటేష్, బల్కంపేట భాస్కర్,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

# బిజినెస్

## ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.12,630 కోట్ల లాభాలు




గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 18 శాతం వృద్ధితో రూ.12,629 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10,708 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2024-25 తుది డివిడెండ్ కింద రూ.2 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.11 డివిడెండ్ చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలో ఆమోదం లభించాల్సి ఉంటుంది. 2024-25లో స్థూల నికర లాభాలు 15.5 శాతం పెరిగి రూ.47,227 కోట్ల నికర లాభాలు సాధించింది. గడిచిన క్యూ4లో ఐసిఐసిఐ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) 11 శాతం పెరిగి రూ.21,193 కోట్లకు చేరింది. డిపాజిట్లు 11.4 శాతం పెరిగి రూ.14,86,635 కోట్లకు చేరాయి. 2025 మార్చి 31 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.67 శాతానికి తగ్గాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయం నాటికి 2.16 జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో 0.42 శాతంగా ఉన్న నికర ఎన్‌పిఎలు.. గడిచిన మార్చి ముగింపు నాటికి 0.39 శాతానికి తగ్గాయి.

## రాణించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్యూ4లో రూ.17,616 కోట్లు..




దిగ్గజ ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఏడు శాతం వృద్ధితో రూ.17,616 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో ఆ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 10 శాతం పెరిగి రూ.32,066 కోట్లుగా చోటు చేసుకుంది. స్థూల రుణాల జారీ 5.4 శాతం పెరిగి రూ.26.43 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్, ఇతర టోకు రుణాల జారీలో 4 శాతం పతనం చోటు చేసుకోవడం గమనార్హం. రిటైల్ రుణాలు మాత్రం 9 శాతం పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.22 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకోసం 2025 జూన్ 27ను డివిడెండ్ రికార్డ్ తేదీగా తీసుకుంది. 2025 మార్చి ముగింపు నాటికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.33 శాతానికి పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయం నాటికి 1.24 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. బ్యాంక్ నికర ఎన్‌పిఎలు మాత్రం 0.46 శాతం నుంచి 0.43 శాతానికి తగ్గాయి. రూ.14.59 లక్షల కోట్ల మార్కెట్ కాపిటలైజేషన్‌తో ప్రయివేటు రంగం బ్యాంక్‌ల్లో అతిపెద్దదిగా ఉంది.

# వ్యాపార విస్తరణే లక్ష్యం

## దేశీయ మార్కెట్‌లో ప్రవేశించనున్న టెస్లా కార్లు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, ప్రభుత్వ సామర్థ్య విభాగం (డోగ్) అధిపతి ఎలన్ మస్క్ ఈ ఏడాదిలో మన దేశంలో పర్యటించబోతు న్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. టెస్లా, స్టార్‌లింక్, స్పేస్‌ఎక్స్, సామాజిక మాధ్యమం ఎక్స్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆయన అధిపతి అన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీతో ఫోన్‌లో సంభాషించిన అనంతరం మస్క్ తన భారత పర్యటనపై ప్రకటన చేశారు. సాంకేతిక పరిజ్ఞానంలో, ఆవిష్కరణలలో సహకారాన్ని, భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసికెళ్లాలని తాము కోరుకుంటున్నామని మోడీ తెలుపగా దానిపై మస్క్ స్పందిస్తూ 'ఈ సంవత్సరం చివరలో భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నాను' అని చెప్పారు. మస్క్ భారత పర్యటనను కేవలం ఓ అత్యున్నత స్థాయి నాయకుడి రాకగానే చూడకూడదు. మస్క్ నేతృత్వంలోని టెస్లా సంస్థ విద్యుత్ రంగంపై ఆశలు పెట్టుకుంది. అలాగే స్టార్‌లింక్‌కు ఉపగ్రహ ఆకాంక్షలు ఉన్నాయి. కాబట్టి మస్క్ కేవలం ఓ స్నేహపూర్వక పర్యటన కోసమో లేదా అవకాశాలను అన్వేషించడం కోసమే భారత్



రావడం లేదు. ప్రపంచ సాంకేతికత, ఆవిష్కరణల వ్యవస్థలో భారత్ తన స్థానానికి మెరుగులు దిద్దుకుంటున్న సమయంలో ఆయన మన దేశానికి వస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాల భారాన్ని తగ్గించుకునేందుకు అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని భారత్ కోరుకుంటోంది. అదే సమయంలో మోడీ-మస్క్ మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది. ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు మస్క్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. అంతరిక్షం, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన తన కుటుంబ సభ్యులతో సహా సోమవారం ప్రధానిని కలుస్తారు. రాబోయే కొద్ది నెలల్లో ముంబయి సమీపంలోని ఓడరేవుకు టెస్లా వేలాది కార్లను రవాణా చేయబోతోంది. తద్వారా ఆ కంపెనీ భారత్‌లో అడుగు పెట్టబోతోంది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) ముంబయి, ఢిల్లీ, బెంగళూరునగరాలలో కార్ల విక్రయాన్ని ప్రారంభించేందుకు టెస్లా సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ, ముంబయి నగరాలలో సిబ్బంది నియామకాన్ని కూడా ప్రారంభించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారత్‌లో కార్లకు భారీ మార్కెట్ ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. గత ఏడాది దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 20 లక్షలు దాటాయి.

## భారీగా పెరిగిన పసిడి ధర.. లక్షకి అడుగు దూరంలో

లక్ష రూపాయలు. వన్ ల్యాక్ రుపీస్. తులం బంగారం కొనాలంటే లకారాన్ని దగ్గర పెట్టుకోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండండి. ఎందుకంటే పసిడి ధర టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది. ఇవాళ, రేపు కూడా ఈ గోల్డ్ ధరల షైనింగ్ పెరగబోతోంది? అంటూ మళ్లీ అలర్ట్ వచ్చేసింది.. అనుకున్నట్లుగానే బంగారం ధర లక్ష మార్కుకు చేరుకుంది. మార్కెట్‌లో గోల్డ్ రేట్స్ రన్ కొనసాగుతోంది.. సోమవారం ఏప్రిల్ 21 2025 నాడు కూడా బంగారం ధర భారీగా పెరిగింది.. దాదాపు రూ.950 మేర ధర పెరిగింది. హైదరాబాద్ లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాముల ధర రూ.99,500 కి చేరింది. దాదాపు 15 రోజుల్లోనే రూ.7,130 మేర ధర పెరిగింది. ఏప్రిల్ 7వ తేదీన 10 గ్రాములు రూ. 91,420 ఉండగా.. శనివారం 10 గ్రాములు రూ.98,550 చేరింది.. ఈ వారంలోనూ బంగారం ధర పెరిగే ఛాన్స్ ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.. 30న అక్షయ తృతీయకు లక్ష దాటొచ్చని అంచనా వేస్తున్నారు. బంగారం ఎడాపెడా పెరగడానికి ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఒకవైపు సుంకాలతో బాదేస్తున్న ట్రంప్, మరోవైపు తమదేశంలోని సెంట్రల్‌బ్యాంక్‌ను కూడా టెన్షన్ పెడుతున్నారు. ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపుతున్నారు. బంగారం ధరలు ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని మార్గెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.. ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయంటే



హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.99వేల 500గా ఉంది. 22 క్యారెట్ల ధర 97510 గా ఉంది..విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99500, 22 క్యారెట్ల ధర 97510 గా ఉంది..ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.98,500గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,300 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.98,350గా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.90,150గా ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 98,350, 22 క్యారెట్ల ధర 90,150 రూపాయలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,350గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.90,150గా ఉంది. వెండి కిలో ధర కూడా రూ.1000 మేర పెరిగి లక్ష మార్కును దాటింది.

# ఓటమితో ఆరంభించి.. హ్యాట్రిక్ విజయాలతో 'ప్లే ఆఫ్స్' బరిలో!

ఐపీఎల్ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ముంబై ఇండియన్స్ 18వ ఎడిషన్‌లో అనూహ్యంగా పుంజుకుంది. వరుసగా రెండు ఓటములతో సీజన్‌ను ఆరంభించిన ముంబై.. ప్రత్యర్థుల భరతం పడుతోంది. ఒకదశలో అట్టడుగున నిలిచిన మాజీ ఛాంపియన్ ఇప్పుడు హ్యాట్రిక్ విజయాలతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. టాపార్డర్, మిడిలార్డర్ చెలరేగుతుండడంతో హార్దిక్ పాండ్యా సేన ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. ఇదే జోరు చూపిస్తే ఈసారి ముంబై టైటిల్ రేసుకు అర్హత సాధించడం ఖాయం అంటున్నారు విశ్లేషకులు. రోహిత్ శర్మ నేతృత్వంలో ఐదు టైటిళ్లు గెలుపొందిన ముంబై.. సీఎస్కే మాదిరిగానే ప్రతి సీజన్‌లోనూ ఫేవరెట్. కానీ, గత 13 ఏళ్లుగా ఆరంభ పోరులో ఓటమి చవిచూస్తున్న ముంబై ఆ తర్వాత ఫీనిక్స్ పక్షిలా దూసుకొచ్చింది. 2013 నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. అయితే.. ప్రత్యర్థులను మట్టికరిపిస్తూ 2015, 2017, 2019, 2020లో ముంబై కప్పును ఎగరేసుకుపోయింది. 18వ ఎడిషన్‌లోనూ అదే సీన్ రిపీట్ అవుతోంది. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ఓడిపోయిన ముంబై.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ చేతిలో 36 పరుగులతో పరాజయం పాలైంది. అయితే.. సొంతగడ్డపై పంజా విసిరిన పాండ్యా సేన డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతాను చిత్తు చేసింది. కానీ, మళ్లీ వరుసగా రెండు మ్యాచుల్లో ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్స్‌పై చేతులెత్తేసింది. ఈ రెండు ఓటముల నుంచి తేరుకున్న ముంబై.. మళ్లీ విజయాల బాట పట్టింది. ఓటమెరుగని ఢిల్లీ క్యాపిటల్స్ కు ముచ్చెమటలు పట్టించి 12



పరుగులతో జయభేరి మోగించింది. ఆ తర్వాత వరుసగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నైలపై విక్టరీ కొట్టి ఆరో స్థానానికి ఎగబాకింది.

**సమిష్టిగా రాణిస్తూ..**

ముంబై పుంజుకోవడంలో ఓపెనర్లు రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్‌లు కీలక పాత్ర పోషించారు. శుభారంభాలు ఇస్తున్న ఈ ఇద్దరు మిడిలార్డర్‌పై ఒత్తిడి తగ్గిస్తున్నారు. హిట్‌మ్యాన్ 7 మ్యాచుల్లో 158 రన్స్ చేయగా.. రియాన్ 208 పరుగులతో రాణించాడు. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధిర్, హార్దిక్ పాండ్యాలు మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థిని భయపెడుతున్నారు. గత మూడు మ్యాచుల్లో ముంబై పైచేయి సాధించడంలో పేసర్లు దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.. స్పిన్నర్ మిచెల్ శాంట్నర్‌ల కృషి ఎనలేనిది. కెప్టెన్ హార్దిక్ మిడిల్ ఓవర్లలో వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే అతడు 11 వికెట్లు పడగొట్టాడు. ఇక డెత్ ఓవర్లలో బుమ్రా యార్కర్లతో బెంబేలెత్తిస్తుంటే.. శాంట్నర్ పొదుపుగా బౌలింగ్ చేస్తున్నాడు. వరుస విజయాలతో ఆత్మవిశ్వాసం కూడగట్టుకున్న ముంబై తర్వాతి పోరులో సన్‌రైజర్స్‌ను ఏప్రిల్ 23న ఢీ కొట్టనుంది.

## టాప్ గ్రేడ్‌లో రోహిత్, విరాట్.. బీసీసీఐ కాంట్రాక్టు జాబితాలోకి అయ్యర్, ఇషాన్



న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను బీసీసీఐ ఇవాళ రిలీజ్ చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టాప్ కేటగిరీని రిటేన్ చేసుకున్నారు. 34 మందితో కూడిన కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ విడుదల చేసింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషణ కూడా కాంట్రాక్టు జాబితాలో ఉన్నారు. %౦ గ్రేడ్ క్యాటగిరీలో మొత్తం నలుగురు క్రికెట్లు ఉన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఆ లిస్టులో ఉన్నారు. %ూ%౦ గ్రేడ్ ఆటగాళ్లకు రిటేన్ ఫీజు 7 కోట్లు చెల్లించనున్నారు. ఇక ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో హీరోగా నిలిచిన శ్రేయాస్ అయ్యర్.. మళ్లీ కాంట్రాక్టు జాబితాలో చోటు సంపాదించారు. అయితే అతనికి గ్రూపు బీలో స్థానం కల్పించారు. ఆ గ్రూపు ఆటగాళ్లకు మూడు కోట్లు చెల్లించనున్నారు. గత ఏడాది అయ్యర్‌ను కాంట్రాక్టు లిస్టును తొలగించారు. ఐపీఎల్ కోసం స్వదేశీ క్రికెట్‌ను ఆడకపోవడం వల్ల గత ఏడాది అయ్యర్‌ఱు ఆ జాబితా నుంచి తప్పించారు. ముంబై బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా గత ఏడాది ఇదే సమస్యను ఎదుర్కొన్నాడు. అయితే ఈ సారి అతనికి గ్రూపు సీ కేటగిరీలో చోటు కల్పించారు. గ్రూపు సీ క్యాటగిరీలో ఆటగాళ్లు కాంట్రాక్టు కింద కోటి ఇవ్వనున్నారు. గత ఏడాది గ్రూపు ఏ లో ఉన్న రిషబ్ పంత్ ఈసారి గ్రూపు ఏ కేటగిరీ లో చోటు దక్కించుకున్నాడు. రిటైర్ అయిన అశ్విన్ స్థానంలో పంత్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. కేటగిరీ ఏ లో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి 5 కోట్లు ఇస్తారు. కేటగిరీ సీ లో అత్యధికంగా 19 మంది క్రికెటర్లు ఉన్నారు. ఆ కేటగిరీలో కొత్తగా చేరిన వారిలో హర్షిత్ రాణా, వరున్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# స్పోర్ట్స్

## సప్పగా సాగుతున్న పాకిస్తాన్ సూపర్ లీగ్.. చెప్పుకోదగ్గ ప్రదర్శన ఒక్కటీ లేదు..!



ఐపీఎల్ 2025కు పోటీగా జరుగుతున్న పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇప్పటివరకు ఒక్క చెప్పుకోదగ్గ ప్రదర్శన కూడా లేదు. ఆటగాళ్ల మెరుపులు లేకుండా దాయాది లీగ్ సప్పగా సాగుతుంది. ఏప్రిల్ 11న మొదలైన పీఎస్ఎల్ 2025లో నిన్నటికి (ఏప్రిల్ 20) పది మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇందులో కేవలం ఒకే ఒక మ్యాచ్ కాస్త ఆసక్తిగా సాగింది. ఏప్రిల్ 12న జరిగిన సీజన్ మూడో మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన్స్ నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు తలో సెంచరీ (మహ్మద్ రి?జ్వాన్, జేమ్స్ విన్స్) నమోదు చేశారు. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో ఇదొక్క మ్యాచే కాస్త ఆసక్తికరంగా సాగింది. ఏప్రిల్ 14న జరిగిన సీజన్ ఐదో మ్యాచ్ కూడా కాస్త పర్వాలేదనిపించినప్పటికీ.. ఆ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీతో మెరిశాడు. అనంతరం పెషావర్ జల్మీ 244 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ.. 141 పరుగులకే కుప్పకూలింది. ఈ సీజన్ మొత్తంలో ఇవే కాస్త చెప్పుకోదగ్గ ప్రదర్శనలు. ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌లు పూర్తయినా కేవలం? 14 హాఫ్ సెంచరీలు మాత్రమే నమోదయ్యాయి. బౌలర్లు కూడా అంతంతమాత్రంగానే ఉన్నారు. ఇస్లామాబాద్‌కు ఆడుతున్న విండీస్ బౌలర్ జేసన్ హోల్డర్ (11) ఒక్కడే ఈ సీజన్‌లో సక్సెస్‌ఫుల్ బౌలర్ అనిపించుకున్నాడు. కరాచీ కింగ్స్ బౌలర్ హసన్ అలీ (10) పర్వాలేదనిపించాడు. పాకిస్తాన్‌లో ఫ్లాట్ పిచ్‌లు ఉన్నా బ్యాటర్లు రాణించలేకపోతున్నారు. 10 మ్యాచ్‌లు పూర్తయినా చెప్పుకోదగ్గ సిక్సర్లు కానీ బౌండరీలు కానీ నమోదు కాలేదు. ఇస్లామాబాద్ ఆటగాడు ఫర్హాన్ అత్యధిక సిక్సర్లు (11), అత్యధిక బౌండరీలు (25) కొట్టిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్ ఈ సీజన్‌లో దారుణంగా విఫల మవుతున్నాడు. బాబర్ 3 మ్యాచ్‌ల్లో కనీసం ఒక్కసారి కూడా రెండంకెల స్కోర్ చేయలేక పోయాడు. బౌలింగ్‌లో షాహీన్ అఫ్రిది (3 మ్యాచ్‌ల్లో 5 వికెట్లు) పర్వాలేదనిపించాడు. ఈ సీజన్‌లో జేమ్స్ విన్స్ మినహా విదేశీ ఆటగాళ్లు ఒక్కరు కూడా స్థాయి మేరకు రాణించడం లేదు. డేవిడ్ వార్నర్ లాంటి అనుభవజ్ఞుడు కూడా తేలిపోతున్నాడు. కొలిన్ మున్రో, టిమ్ సీఫర్ట్, సామ్ బిల్లింగ్స్, ఫిన్ అలెన్ లాంటి విధ్వంకర వీరులు కూడా అడపాదడపా ప్రదర్శనలకే పరిమితమవుతున్నారు. భారీ హిట్టర్‌గా పేరున్న రిలీ రొసో తడబడుతున్నాడు. లోకల్ హీరోలు సల్మాన్ అఘా, మహ్మద్ హరీస్, ఫకర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, అబ్దుల్లా షఫీక్ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతున్నారు.



# బిగ్‌బాస్ ఫేం అమర్‌దీప్ కొత్త సినిమా షురూ

బిగ్‌బాస్ షోతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నటుడు అమర్‌దీప్ చౌదరి కొత్త సినిమా 'సుమతీ శతకం' ఘనంగా ప్రారంభమైంది. సన్నీ లియోన్ నటించిన 'మందిర' చిత్రంతో విజయం సాధించిన విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో, కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఎం.ఎం. నాయుడు దర్శకుడిగా తొలి అడుగు వేస్తున్నారు. ఈ చిత్రంలో అమర్‌దీప్ చౌదరి, సైలీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా అమరావతిలోని వైకుంటపురం విలేజ్ టెంపుల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టగా, వెన్నా సాంబశివారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. 'సుమతీ శతకం' కథను బండారు నాయుడు అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రఫీని హాల్‌స్వామి, ఎడిటింగ్‌ను సురేష్ విన్నకోట నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుందని నిర్మాతలు ప్రకటించారు.

# లోకల్ ట్రైన్‌లో ఆ హీరోయిన్‌కి చేదు అనుభవం.. ఏకంగా ముద్దే అడిగేశాడుగా..!

సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. ఇటీవల ఈ అమ్మడు హాట్ కామెంట్స్ చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడుతూ వారు నాభిపై ఎక్కువ ఫోకస్ పెడతారని, నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని అది చాలా ఇబ్బందిగా ఉంటుందని పేర్కొంది. అలానే తనతో, తన స్నేహితులతో ఇబ్బందికరంగా ప్రవర్తించడం గురించి ఓపెన్ అయింది. ముంబయిలో ఓ రోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో జర్నీ చేస్తుండగా, ఆ సమయంలో మేము కాకుండా ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరు లేరు ..ఆ టైంలో ఓ వ్యక్తి అందులోకి వచ్చేందుకు యత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అంటూ సైగలు చేయడంతో నేను, నా ఫ్రెండ్స్ భయపడ్డాం. మాకు ఏం చేయాలో అర్థం కాక వణికిపోయాం. దాదాపు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే అక్కడ కొంతమంది ప్రయాణికులు మా కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. అప్పుడు మేము ఊపిరి పీల్చుకున్నాం అని మాళవిక చెప్పుకొచ్చింది. 21 ఏళ్లకే హీరోయిన్‌గా కెరీర్ మొదలు పెట్టిన తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో లుక్స్ పరంగా విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తన తొలి సినిమా రిలీజ్ అయ్యాక చాలా సన్నగా ఉన్నానని ఎంతో మంది ట్రోల్ చేశారట. 'ఫస్ట్ సినిమా తర్వాత నా శరీరాకృతి ఎంతో మారింది. కొంచెం బొద్దుగా మారిన తర్వాత కూడా విమర్శించారు. దక్షిణాది చిత్రాల్లో కనిపించాలంటే అమ్మాయి కాస్త బొద్దుగా ఉండాలి. హీరోయిన్స్ బొడ్డు మీదే ఎక్కువగా ఫోకస్ పెడతారు అంటూ కామెంట్స్ చేసింది.. హీరోయిన్స్ కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు అంటూ మాళవిక కామెంట్స్ చేసింది. మాళవిక ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'తో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు.





# ఏడువారాల మొక్కు.. రెండోవారానికే సినిమా ఆఫర్.. ఈ గుడి చాలా పవర్‌ఫుల్

తొలి సినిమాతో హిట్టందుకోవడం కొందరికే సాధ్యమవుతుంది. కానీ ఈ బ్యూటీ ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది. తనే కోర్ట్ మూవీ హీరోయిన్ శ్రీదేవి ఈ కాకినాడ పిల్ల సోషల్ మీడియాలో రీల్స్ చేసి ఫేమస్ అయింది. ఆ పాపులారిటీతోనే కోర్ట్ సినిమా నుంచి పిలుపొచ్చింది. ఆడిషన్‌లో సెలక్ట్ అవడంతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది.

**ఆ గుడికి వెళ్లాకే..**

అయితే కోనసీమ తిరుమలగా పిలుచుకునే వాడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాకే తనకు కోర్ట్ సినిమా వచ్చిందంటోంది శ్రీదేవి. తాజాగా వాడపల్లి దేవాలయాన్ని సందర్శించి మొక్కులు కూడా సమర్పించుకుంది. ఆమె మాట్లాడుతూ.. మంచి సినిమా ఛాన్స్ రావాలని వాడపల్లి దేవుడిని కోరుకున్నాను. ఇందుకోసం ఏడువారాలపాటు ఆలయానికి వస్తానని మొక్కుకున్నాను.

**ఈ గుడిలో అనుకున్నవన్నీ జరిగాయి**

రెండోవారానికే నాకు కోర్ట్ సినిమా ఆఫర్ వచ్చింది. సినిమా కూడా చాలా పెద్ద హిట్టయింది. ఇప్పుడు ఏడువారాలు పూర్తయ్యాయి. ఒక పూజ చేయించుకునేందుకు ఆలయానికి వచ్చాను. ఇక్కడ ఏం అనుకున్నా నెరవేరుతుంది. నాకు చాలా మంచి జరిగింది. నేను కోరుకున్నవన్నీ జరిగాయి అని శ్రీదేవి చెప్పుకొచ్చింది. ఇంతకీ ఈ గుడి ఎక్కడుందంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ఉంది.

# మారణహోమానికి సిద్ధమైన ఎన్టీఆర్

## జూనియర్ అభిమానులు ఫుల్ ఖుష్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత వచ్చిన దేవర చిత్రంతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. దేవర తర్వాత ఎన్టీఆర్ ఏ హీరోతో సినిమా చేయనున్నాడు, షూటింగ్ ఎప్పుడు మొదలు పెడతాడు, ఎప్పుడు పూర్తి చేస్తాడు అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. ఇప్పుడు అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు యంగ్ టైగర్ ఏప్రిల్ 22 నుంచి కర్ణాటకలో జరగనున్న షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఎన్టీఆర్ హైదరాబాద్ ను వదిలి కర్ణాటకకు వెళ్లాడు. కర్ణాటక వెళ్తూ ఎయిర్‌పోర్టులో తన నిర్మాతలతో మాట్లాడుతూ కనిపించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్‌ని తమ కెమెరాలలో బంధించారు. ఎన్టీఆర్ లుక్ అయితే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేనంత సన్నగా , స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. జాకెట్ లాంటి షర్ట్, కళ్లకు అద్దాలు పెట్టుకుని తన లుక్‌తో ఆకట్టుకున్నాడు ఎన్టీఆర్. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాలో ఎన్టీఆర్ ను నీల్ చాలా కొత్తగా ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా ఆడియన్స్ కు నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని చిత్ర యూనిట్ చెప్తోంది. ఇటీవల ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మొదలైంది. ఈ క్రేజీ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ సెట్స్ లో అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. మారణహోమానికి ముందు ప్రశాంతత.. అంటూ ఎన్టీఆర్ షూటింగ్ కోసం స్టార్ట్ అయిన వీడియోను షేర్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లలో నవీన్ యెర్నేని, రవిశంకర్, నందమూరి కళ్యాణ్ రామ్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని సృష్టించనుందని అంటున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,